జనగామ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

డీసీసీ పీఠంపై 'కొమ్మూరి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. డీసీసీ అధ్యక్షుల ప్రకటన తొలిదశ లోనే జనగామ డీసీసీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరు ఖరారైనా చివరికి దాన్ని అడ్డుకోవడంలో పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గ్రూపు సఫలీకృతమైంది. ఈ క్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో అటు 'పొన్నాల', ఇటు 'కొమ్మూరి' నాయకత్వంలో పార్టీ రెండు ముక్కలై పార్టీ కార్యక్రమాలను సైతం ఎవరికీ వారే నిర్వహించడం పరిపాటిగా మారింది. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలోనూ ఈ విభేధాలు రచ్చకెక్కిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా జనగామ డిసిసి అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ప్రకటించడంతో ఆయన అనుచరుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఇదే క్రమంలో ఇప్పటి వరకు జనగామ డిసిసి అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నించిన 'పొన్నాల' గ్రూపులో అసహనం వ్యక్తమవుతుంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ 'కొమ్మూరి'కేనని బల మైన ప్రచారం జరుగుతోంది. ఇదే క్రమంలో 'కొమ్మూరి' తనదైన శైలిలో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులతోపాటు ప్రజలను నేరుగా కలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.



జనగామ జిల్లాలో జనగామతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలుండగా, జనగామ డిసిసి అధ్యక్ష పదవిని ప్రకటించడంలో టిపిసిసి నాయకత్వం తీవ్ర జాప్యం చేసింది. తాజాగా ఎట్టకేలకు డిసిసి అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరును ప్రకటించడంతో జిల్లాలో పార్టీ కార్యక్రమాలు ఊపందుకునే అవకాశం ఏర్పడింది. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాటి నుండి పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతో విభేధాలున్నాయి. 'కొమ్మూరి' జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశిస్తుండడమే దీనికి కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లోనే జనగామ కాంగ్రెస్ టికెట్‌నాశించిన 'కొమ్మూరి'కి భంగపాటు తప్పలేదు. 'పొన్నాల'కు చివరి నిమిషంలో పార్టీ బి ఫారమిచ్చింది. వయస్సురీత్యా 'పొన్నాల'కు ఇవ్వొద్దని నాడు పార్టీ నాయకత్వం భావించినట్లు ప్రచారం జరిగింది. గత ఎన్నికల సందర్భంలోనే 'పొన్నాల'కు ఇదే చివరి అవకాశమని పార్టీ వర్గాల్లో చర్చ జరిగిన విషయం విదితమే. ఇదిలావుంటే జనగామ డిసిసి అధ్యక్ష పదవిని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆశించి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుండడంతో ఆయనకు దక్కకుండా 'పొన్నాల' తీవ్రంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే అన్ని డిసిసి అధ్యక్షుల పేర్లను ప్రకటించినా 'పొన్నాల' అడ్డుపడడంతో జనగామ డిసిసి అధ్యక్ష పదవిని ప్రకటించలేదు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో పార్టీ కార్యక్రమాలు ఎవరి నాయకత్వంలో నిర్వహించాలో తేల్చుకోలేని దుస్థితిలో పార్టీ నేతలు అయోమయంలో పడ్డారు. మరోవైపు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పిసిసి సభ్యుడిగా నియమించినా, 'కొమ్మూరి' పిసిసి సభ్యుడు కాదని 'పొన్నాల' అనుచరులు ప్రచారం చేశారు. దీంతో ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో పిసిసి సభ్యుడిగా ఓటు వేసినట్లు నమోదైన ధృవీకరణ పత్రాన్ని 'కొమ్మూరి' విలేకరుల సమావేశంలో ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది.

సయోధ్య కుదిరేనా..?

జనగామ డిసిసి అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఖరారు చేసినా నియోజకవర్గంలో రెండు గ్రూపుల మధ్య సయోధ్య కుదురుతుందా ? లేదా ? అన్న సందేహాలు లేకపోలేదు. గతంలో హన్మకొండ జిల్లాకు చెందిన డిసిసిబి మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి జనగామ డిసిసి అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ క్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో 'జంగా' వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో జనగామ డిసిసి అధ్యక్ష పదవికి పోటీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పదవి కోసం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పోటీపడుతుండగా, 'పొన్నాల' తన అనుచరులకు ఈ పదవిని ఇప్పించుకోవడానికి విఫలయత్నం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పార్టీ పిలుపు మేరకు జరిగిన కార్యక్రమాలు జనగామ నియోజకవర్గంలో ఇద్దరు నేతలు ఎవరికివారే నిర్వహించారు. పలు గ్రామాల్లో 'పొన్నాల'ను 'కొమ్మూరి' గ్రూపు నేతలు అడ్డుకున్న సందర్భాలున్నాయి. దీంతో పార్టీ కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. తాజాగా డిసిసి అధ్యక్షుడిగా 'కొమ్మూరి'ని ఖరారు చేసిన నేపథ్యంలో ఈ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిరితే నియోజకవర్గంలో కాంగ్రెస్ బలమైన శక్తిగా అవతరిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అపార అనుభవం కలిగిన 'పొన్నాల'కు పార్టీ అధికారంలోకి వస్తే సముచిత ప్రాధాన్యతనిస్తామని పార్టీ హామినిస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.



ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్, జోనల్ స్థాయి అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడిఏ పీఓ అంకిత్, ఎస్పి గౌస్ ఆలంలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ములుగు నియోజకవర్గం పరిధిలో ఉన్న 303 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 37రూట్లలో 25 సెక్టార్ అధికారులను నియమించామని, వీరికి అదనంగా మరో 5 సెక్టార్ అధికారులను రిజర్వ్ కింద ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, వీటిలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని, నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల పరిధిలో పార్టీ ఆఫీసులు లేకుండా పరిశీలించాలని, అనుమతి లేని ప్రచార వాహనాలు, ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల వాహనాల వినియోగం, ఎంసిసి నిబంధన ఉల్లంఘన పై నిఘా ఉంచాలని అన్నారు. వ్యక్తిగతంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించకుండా రూట్ మ్యాప్ ఫైనల్ చేయవద్దని, రిపోర్ట్ చేయడం మర్చిపోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలింగ్‌కు ముందు నిర్వహించే ఓటరు సవరణ షెడ్యూల్ పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని, అధికారి వద్ద ఉన్న ఓటర్ జాబితాలో పేర్లు చూసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అందించాలని, ఈవీఎం వినియోగంపై విస్తత ప్రచారం కల్పించాలని అనాట్నరు. పోలింగ్‌కు ఐదు రోజుల ముందు ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగేలా బూత్ స్థాయి అధికారులను పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ నాడు రిజర్ ఈవీఎం యంత్రాలు, ఎక్స్ట్రా పవర్ బ్యాక్ లు సేకరించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ సిబ్బందికి చివరి నిమిషంలో వచ్చే సందేహాలను నివత్తి చేయాలని, పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని కంట్రోల్ రూమ్ పంపాలని తెలిపారు. సెక్టర్ అధికారులు ప్రైవేట్ వాహనాలు వినియోగించవద్దని, అదనపు ఈవీఎం యంత్రాలను స్టిక్కర్లు లేకుండా పెట్టుకోవద్దని మీడియాతో అభ్యర్థులతో రాజకీయ పార్టీలతో సంప్రదించవద్దని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణు గోపాల్, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సంకీర్త్, ఆర్డీవో కే సత్య పాల్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకన్న, సెక్టోరియల్, జోనల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బెడ్ షీట్లు పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

గొంది మల్లారెడ్డి నర్సమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గొంది మల్లారెడ్డి నర్సమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ నరసింహారెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని వరద బాధితులకు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం చేయడం గొప్ప వరమని అన్నారు. వరద బాధితులకు నరసింహ రెడ్డి బెడ్ షీట్లను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అకాల వర్షాలు పడి ,వరదలతో ఇల్లు మునిగి ,కట్టు బట్టలతో , ప్రాణాలతో బయటపడ్డ ,,బాధితులను ఆదుకోవడానికి ,వచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కు ,అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు , ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కష్ణ,జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, ఎంపీటీసీ ఏడుకొండలు,వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చిత్తు ,గ్రామ అధ్యక్షుడు అర్ వెంకటేశ్వర్ రావు,జంపాల చంద్ర శేకర్,మహిళా నాయకులు ,నాగ మని ,పులు సం లక్ష్మి ,ట్రస్ట్ సభ్యులు ,ప్రశాంత్ ,విజయ కాంత్ ,మహేష్ , దినేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలోని అప్పుల బాధ భరించలేక తన ఆరు ఎకరాల ప్రత్తి చేనులో పురుగుల మందు తాగి మతి చెందిన ఎర్రం రామకష్టారెడ్డి, (42) అనే రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అమ్జద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు మతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకుండా సకాలంలో కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, పురుగుమందు, ఎరువుల ధరలు విపరీతంగా పెంచడం మూలంగా రైతులు అప్పుల పాలు అయ్యి ఇటు ప్రకతి వైపరీత్యం దాడి, అటు ప్రభుత్వం దాడి చేయడం వలన రైతులు అప్పుల పాలు అయి ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆరోపించారు. రామకష్టారెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండి గఫూర్ పాషా, వి సమ్మయ్య, డి వెంకటస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యా వ్యవస్థపై పట్టింపేదీ ?

సమస్యల వలయంలో ధర్మారం ఎంపీపీస్ పాఠశాల

బూజులు పట్టి అధ్వాన పరిస్థితులలో నూతన నిర్మాణాలు

పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-వాజేడు





వాజేడు మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా వ్యవస్థ కుంట పడింది. 60మంది విద్యార్థులకుగాను ఒక్క ఉపాధ్యాడి చేత నెట్టుకొస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. పది నెలలుగా పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు బాధ పడుతున్న పట్టించుకునేవారు కరువయ్యారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ నాలుకకు మందు పెడితే వున్న నాలుక ఊడిందన్న సామెతలా కాంట్రాక్టర్ పనుల తీరు ఉంది. మన ఊరు మన బడి లో భాగంగా నూతన తరగతి గది నిర్మించేందుకు పాఠశాలలో ఉన్న చేతి పంపు లో మోటర్ వేసి అందులోనే వుంచటంతో చేతి పంపు పనిచేయక, మోటర్ నీళ్లు రాక, గత పది నెలలుగా నీటి కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం లో నూతనంగా నిర్మించిన నీటి ట్యాంక్, వాషింగ్ భేషన్, మరుగుదొడ్లు నిరూపయోగంగా దర్శనమిస్తున్నాయి. పాఠశాల చుట్టూ ప్రహరీ లేక వర్షపు నీరు మురుగు నీరు చేరి దోమల బెడద విపరీతంగా పెరిగిందని, వంట వండేందుకు సైతం పక్కింటి కరెంట్ వాడుతున్న వారికీ బిల్లులు చెల్లిస్తున్నారని, పాఠశాలలో ఇన్ని సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోని పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

10 నెలలుగా సమస్యలు...



ధర్మారం గ్రామ ఎంపీపీఎస్ పాఠశాల లో గతపది నెలలుగా నెలకొన్న సమస్యలపై అధికారులు పట్టించుకోవడం లేదు.విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కషి చేయాలి.

– గౌరారపు చంద్ర శేఖర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి



అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు



అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని,

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తెలిపారు.అమరుల యాదిలో భాగంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గట్టమ్మ నుండి జాతీయ రహదారిపై నుండి 150 బైక్ లతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ భవన్ లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లుగీత కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు సేఫ్టీ మోకు ఇస్తామని గీతన్నబందు ద్వారా కుటుంబాలను ఆదుకుంటామని గీత కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వంతో చర్చించి ఆయా సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని అన్నారు. ఏజెన్సీ లో కల్లు గీత వత్తి చేస్తున్న గౌడ్ అన్నల సమస్యలపై ప్రత్యేక దష్టి సారిస్తానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో కల్లుగీత కార్మికుల సమస్యలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని అన్నారు. ప్రధానంగా ఏజెన్సీలో గీత వత్తి చేస్తున్న కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రభుత్వం పాలకులు ఓట్ల రాజకీయం కోసమే చేస్తున్నారని అన్నారు. ఏ వృత్తికి లేని ఆంక్షలు కల్లుగీత వత్తికి ఎందుకు అని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. గౌడ్ అన్నల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని లేనిచో సెప్టెంబర్ లో లక్షలాది మంది గీత కార్మికులతో ప్రగతి భవన్ ముందు ధర్నా చేస్తామని అన్నారు. గీతన్న భీమా విధివిధానాలు అన్ని సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని అన్నారు. 50 సంవత్సరాల నిండిన కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఆసరా పింఛన్ తక్షణమే అందజేయాలని అన్నారు. తాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే పరిహారాన్ని పెంచాలని అన్నారు. ఇటీవల తాడిచెట్ల పైనుండి పడి గాయపడిన వికలాంగులైన వారికి ఐదుగురికి తాడి కార్పొరేషన్ నుండి మంజూరైన చెక్కులను ఒకరికి 15 వేల చొప్పున అందించారు. అనంతరం బయ్యక్కపేట గ్రామానికి చెందిన ఎరుకలి హేమలత గౌడ్ ఏడు జోన్ల పరిది లో మొదటి స్థానం ఓపెన్ టాప్ లో ఎస్సై సీటు కొట్టినందుకు ఆమెను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, గౌడ్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్, కల్లు గీత సంఘాల ఐక్యవేదికల నాయకుడు కారు పోతుల యాదగిరి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి సదయ్య గౌడ్, ముస్నపెల్లి మొండయ్యగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ పంజాల ఉదయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సురేందర్ గౌడ్, వేణు గౌడ్, ఎలేంద్ర గౌడ్, సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



గహలక్ష్మి దరఖాస్తు గడువు ఆగస్టు 10న ముగియడంతో అనేకమంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోలేదని దరఖాస్తు చేసుకునే గడువు ప్రభుత్వం ఆగస్టు 30 వరకు పొడిగించాలని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి బంధు సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గహలక్ష్మి దరఖాస్తు ముగియడంతో దరఖాస్తు చేసుకొని లబ్దిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వైన్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి పది రోజులు గడివిచ్చి గహలక్ష్మి పథకానికి మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వటం అన్యాయం అన్నారు .దరఖాస్తు చేసుకోవడానికి కులం, ఆదాయం, కరెంటు బిల్లు ,ఇంటి పట్టా, రేషన్ కార్డు లాంటి దరఖాస్తు ఫారం తో జతచేయాలని చెప్పడంతో ధ్రువీకరణ పత్రాలు సమకూర్చుకోవడానికి సమయం సరిపోలేదన్నారు. కాబట్టి ఆగస్టు 30 వరకు దరఖాస్తు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల గడువుతో లబ్దిదారుల్లో ఆందోళన మొదలైందని, గహలక్ష్మి పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఇంటి స్థలం దస్తావేజులు గహిణి పేరున ఉండాలని కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జత చేయడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలాలు లేవని దళితులకు పేదలకు వారసత్వంగా వచ్చిన స్థలాలు మాత్రమే ఉంటాయని గతంలో ప్రభుత్వాలు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేశాయని వాటిలోని నిర్మాణాలు చేసుకొని జీవిస్తున్నారని అటువంటి వారికి ఎటువంటి దస్తావేజులు లేవని అన్నారు. నిబంధనలతో అర్హులు నష్టపోతారని అన్నారు. కుటుంబంలో ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఉన్న వారాలకు గహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం గహలక్ష్మి పథకానికి మూడు రోజులు మాత్రమే గడివిచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. లబ్దిదారుల ఎంపిక గ్రామపంచాయతీ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి గహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి గహలక్ష్మి పథకం మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించకుంటే లబ్దిదారులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. శ్రీధర్ ,వి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్చి నారుమల్ల రైతుల నష్టం తీర్చలేనిది : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల వచ్చిన వరదలతో మండల కేంద్రంలోని గౌరారం వాగు పొంగి పొర్లి పాత, కొత్త బ్రిడ్జ్ సమీపాల్లో రైతులు పోసుకున్న మిర్చీనారుమల్లు మునిగి, కొట్టుకోనిపోయి జరిగిన నష్టాన్ని పూడ్చలేనిదని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి గౌరారంవాగు ప్రాంత రైతులను కలిసి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే సీతక్కతో మాట్లాడుతూ పాత, కొత్త బ్రిడ్జ్ ప్రాంతాల్లోని నారుమల్లలో సుమారు 3 కోట్ల విలువైన మిర్చీ నారుమల్లు వరదలకు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని ఆమె దష్టికి తెచ్చారు. జరిగిన నష్టాన్ని రెవిన్యూ హార్టీకల్చర్ అధికారులతో సర్వే జరిపిచి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే విషయాన్ని వర్షాకాలం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడి ములుగు నియోజకవర్గంలో వరదలతో జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రబుత్వం దష్టికి తెచ్చి న్యాయం జరిగేలా కషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఆమె వెంట నాయకులుగుమ్మడి సోమయ్య, పూజరి సురేందర్ బాబు, వెంగళ బుచ్చిరెడ్డి, కారుపోతుల నర్సయ్య, ఇర్సవడ్ల వెంకన్న, హిదాయతుల్లా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కోసమే బీఆర్ఎస్ గృహలక్ష్మి పథకం

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓట్ల కోసమే ఉన్నఫళంగా గహలక్ష్మి పథకం తెచ్చిందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..గడిచిన తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఇంత కాలం నుండి కానిది, ఈ మూడు నెలల్లోనే ఒక్కో నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు ఎలా ఇస్తారని కేసీఆర్ ను ప్రశ్నించారు. తెలంగాణలో మద్యం టెండర్లకు మరో నాలుగు నెలల గడువు ఉన్నప్పటికీ, ముందుస్తుగా టెండర్లు ఎందుకు పిలుస్తున్నారని అన్నారు. మద్యం టెండర్ల దరఖాస్తుకు 15 రోజులు గడువు ఇచ్చి, ఇళ్లకు మాత్రం కేవలం 3 రోజుల గడువు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మోరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుశాపూర్, చైన్‌పాక, రామకష్ణా పూర్(వి) తదితర గ్రామాలల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.1 లక్ష సాయమందించి, వరదలతో రైతుల పొలాలు కోతకు గురై భారీగా ఇసుకమేటలు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి సాయం అందించాలని జీఎస్సార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, గణపురం మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, సీనియర్ నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, బెల్లంకొండ మనోహర్ రావు, తోట రంజిత్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో భూపాలపల్లి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి

అభివద్ధి పథంలో భూపాలపల్లి దూసుకుపోతుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్, రైతు వేదికల నిర్మాణం, ఎరువుల కొరత లేకుండా, సకాలంలో విత్తనాలు అందిచడం, వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు కొనుగోలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. కరోనా వల్ల రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికి ఇప్పుడిప్పుడే పరిస్థితులు మెరుగు పడ్డాయన్నారు. రైతు రుణమాఫీ విడతల వారిగా చేయడం చాలా గొప్ప విశేషమని అన్నారు. జిల్లాలో దాదాపు 60,601మంది రైతులకు రూ.360.28కోట్ల లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలోనే అకాల వర్షాలతో నియోజకవర్గంలో ఎంతో నష్టం వాటిల్లిందని, దెబ్బతిన్న చెరువులు, రోడ్లు, విద్యుత్తు గ్రామాల నష్టాలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నియోజవర్గంలో మొదటి ప్రధాన్యతగా రోడ్లు, చెరువుల పునరుద్ధ రణకు రూ.50 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా హుజురాబాద్ – భూపాలపల్లి నియోజకవర్గ వర్గాలను అనుసంధానంగా ఉన్న రోడ్డు రెండు దారులు చేయాలని కోరగా రూ.14 కోట్లు మంజూరు చేశారన్నారు. నవాబుపేట, జడలపేట,జగ్గయ్యాపేట ,సుల్తాన్ పూర్ గ్రామాలలో సైడ్ డ్రైన్ల నిర్మాణం కోసం రూ.2కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని 4(కనపర్తి, కాశింపల్లి, మెట్ పల్లి, అప్పయ్యపల్లి) నూతన చెక్ డ్యామ్ ల నిర్మాణానికి 20కోట్ల నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజ్ కి అదనంగా 110కోట్లతో అదనపు గదులు, ఆశ్రమ భవనాలు నిధులు కేటాయించారని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖాన సేవలు వినియోగించుకోవాలని కోరారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా ఏడు చిట్యాల మండలం రామచంద్రపురం, భూపాలపల్లి మండలం కొంపెల్లి తండ, గొర్లవీడు తండ, గొరికొత్తపల్లి మండలంలో బాలయ్యపల్లి, కొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలంలోని బద్దం పల్లి, టేకుమట్ల మండలంలోని కలికోటపల్లి పల్లెలను గ్రామపం చాయతీలుగా చేశారన్నారు. జిల్లా ప్రభుత్వ దవాఖానకు పూర్తి స్థాయి బాధ్యతలతో ఒక సూపరెండెంట్ ని నియమించాలని వైద్య శాఖ మంత్రి కోరామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్య వతి రాథోడ్ ప్రత్యేక చొరవతో గిరిజన గ్రామాల అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలి పారు. పార్లమెంట్‌లో 24 గంటల కరెంటు ఇవ్వడం లేద ని ప్రస్తావించిన బండి సంజయ్ రాష్ట్రంలో ఎక్కడైనా కరెంట్ తీగను పట్టుకో తెలుస్తుందని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ గడపగడపకు వెళ్లి తెలియజేయాలని మన ఊరు–మన రమణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న మోరాంచపల్లి ఇతర గ్రామాలకు ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.7 జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్ళెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఫలించిన పోడు రైతుల కల



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కొన్నేండ్లుగా ఎదురుచూస్తున్న గిరిజన పోడు రైతుల కల సీఎం కేసీఆర్ నెరవేర్చారని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని శివాపురం గ్రామంలో 62 మంది పోడు రైతులకు పట్టా పుస్తకాలను గోవింద్‌నాయక్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు చేసుకొని జీవించే రైతులకు హక్కు కల్పించారన్నారు. ఆ రైతులకు సైతం రైతు బంధు, రైతు బీమా కూడా వర్తింప చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌పై విశ్వాసాన్ని ప్రజలు చూపుతారన్నారు. రైతులకు ఉచిత కరెంటుతో పాటు రైతు రుణ మాఫీ చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో శివాపూర్ గ్రామ సర్పంచ్ వంక దేవేందర్, శివాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగుల మహేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునిల్‌కుమార్, ములుగు జిల్లా ఎస్టీ సెల్ ఇన్‌చార్జి ఖాజాపాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఏటూరునాగారం వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్,పెంచికల. లక్ష్మీనారాయణ, సమ్మిరెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని అల్లంవారి ఘణపురంలో 10 మంది గిరిజన పోడు రైతులకు పట్టాపాస్‌పుస్తకాలను ఎంపీటీసీ కోట నర్సింహులు, సర్పంచ్ పలక చిన్నన్న అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.



462మందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధి 15 పంచాయతీలకు చెందిన 462 మంది లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా శుక్రవారం ఆర్ఓ ఎఫ్ ఆర్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ.. అర్హులైన గిరిజనులు వేలమంది దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా కొందరికి పట్టాలు మంజూరిచేసి చేతులు దులుపుకుందన్నారు. అర్హులందరికీ పట్టాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీ చిడెం మోహన్ రావు , ఎంపీటీసీ సీతదేవి, జయమ్మ సర్పంచ్ లు కన్నయ్య, కృష్ణర్జునరావు ,అట్టం సత్యం సరస్వతి వార్డ్ సభ్యులు, క్రాంతి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



కాకతీయ శిల్ప సంపద భావితరాలకు అందించాలి

భూపాలపల్లి మెడికల్ కళాశాల ప్రొఫెసర్ నవీన్‌కుమార్

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల శిల్ప సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గో సంరక్షణకు యువత ముందుకు రావాలని భూపాలపల్లి మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ అన్నారు. ఐదు సంవత్సరాలపాటు ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన పదోన్నతి పై ప్రొఫెసర్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెడికల్ కళాశాలకు వచ్చిన సందర్భంగా కోటగుళ్ళ గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



లైంగిక వేధింపులు, దాడులపై అవగాహన

నవతెలంగాణ-చిట్యాల

బాల కార్మిక మానవ హక్కుల రవాణా పిల్లలపై జరుగు లైంగిక దాడులపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పులి వెంకట్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఏహెచ్‌టియు ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ శ్రీనాథ్, పిల్లలపై జరిగే లైంగిక దాడుల, బాండెడ్ లేబర్, బాలకార్మిక మానవ అక్రమ రవాణా, గంజాయి నివారణ, మహిళల పై జరుగు దాడులు గురించి అవగాహన కల్పించారు, ఏహెచ్‌టీయూ సిబ్బంది కానిస్టేబుల్, పాఠశాల ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ రఘుపతి, నీలిమ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ తమిళిసైని కలిసిన 'నాసిరెడ్డి'

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను జాతీయ మిర్చీ టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్, మండలంలోని అకినేపల్లి మల్లారంకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి శుక్రవారం హైదరాబాద్ రాజ్ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు కేరళం రాష్ట్రం నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన యాలకుల సుగంధ హారాన్ని, వ్యవసాయ రంగానికి చిహ్నమైన నాగలి బహూకరించారు. అనంతరం మండలంలో ఇటీవల వచ్చిన వరదలతో మిర్చీ రైతులు, మండలంలోని లోతట్టు ప్రాంతాలైన అకినేపల్లి మల్లారం, మంగపేట, కమలాపురం గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా నష్టపోయారని నివేదిక అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట స్పైసెస్ బోర్డు అధికారి గాదె లింగప్ప, సమ్మిరెడ్డి అధికారులు పాల్గొన్నారు.



ఎస్పీని కలిసిన టీయూడబ్ల్యూజే-143 నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించీన పుల్లా కరుణాకర్‌ను టీయూడబ్ల్యూజేహెచ్-143 నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ ఆధ్వర్యంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, టెంజు జిల్లా అధ్యక్షుడు సంపత్, రాష్ట్ర నాయకులు అల్లం హరి, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, తిక్క ప్రవీణ్, చిరంజీవి, జగన్, రంజిత్, రాంబాబు, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకన్న, రవి, పుల్ల సజన్, రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ : ఐటీడీఏ పీవో

నవతెలంగాణ - ములుగు



తెలుగు, ఇంగ్లీష్, గణిత శాస్త్రాల్లో విద్యార్థులకు వారంలో మూడు రోజులు ఆన్లైన్‌లో శిక్షణ అందించాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం జాకారం వైటీసీలో 17 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు మైండ్ స్పార్క్ ప్రోగ్రాం ప్రారంభిం చారు. రాష్ట్రంలో 50 పాఠశాలలోఈ కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. ఏటూర్‌నాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో 17 పాఠశాలల్లో నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్నాయని, ప్రతి రెండు పాఠశాలలకు ఒక ఇన్స్ట్రక్టర్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులకు యూజర్ ఐడి, పాస్వర్డ్ ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడానికి కమిషనరేట్ నుండి ఏర్పాట్లు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశి రామ్, డిప్యూటీ డిఓ సారయ్య, ఏసీఎంవోస్ కె రవీందర్,ఎల్ శ్రీరాములు,బి ఈరూలాల్, ఏపిసిఎంఓ బి వాగ్య , అమెజాన్ నుండి ఇన్స్ట్రక్టర్స్, హెడ్మాస్టర్స్, టీచర్స్ పాల్గొన్నారు.

బ్రిడ్జిలను ఎన్‌హెచ్ అధికారుల పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి



ఏజెన్సీలో గతంలో విస్తారంగా కురిసిన వర్షాలకు జలగలంచ, ముండాల తోగు, గుండ్ల వాగు బ్రిడ్జిలు కోతకు గురై ప్రజా రవాణాకు అంతరాయం జరుగు తున్న విషయం విధితమే. శుక్రవారం ఇంజనీరింగ్ చీఫ్ నేషనల్ హైవే గణపతి రెడ్డి, ఎస్సీ నేషనల్ హైవే వరంగల్ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నేషనల్ హైవే ఎం విద్యాసాగర్, డిఈ నేషనల్ హైవే ములుగు బి కుమారస్వామి, ఏఈ లు మధు, చేతన్ నేషనల్ హైవే అధికారుల బందం సందర్శించి పరిశీలించారు. జలగలంచ బ్రిడ్జి కి ముందు ఇంకో అదనంగా ఎక్కువ సామర్థ్యం గల కొత్త బ్రిడ్జి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. మొండాల తోగు బ్రిడ్జి కి రిటర్నింగ్ వాల్ నిర్మించాలని సూచించారు. గుండ్లవాగు బ్రిడ్జికి ఇంకో అదనంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఎంత తొందరగా పంపిస్తే అంత తొందరగా మంజూరు చేసి, పనులు ప్రారంభించి నేషనల్ హైవే కు అంతరాయం లేకుండా మెరుగుపరచవచ్చు అన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ పిన్నింటి యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి

ఐటీ మాస్టర్ చైర్మన్ వేముల శంకర్

నవతలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రతి ఇంటిపై మువ్వెన్నెల జెండా ఎగురాలని ఐటీ మాస్టర్ చైర్మన్ వేముల శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమత్ మహోత్సవ్ ఆగస్టు 15 కు 75 వారాల ముందు ప్రారంభమై స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగుతుందని అన్నారు. హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమాన్ని పురస్కరించుకుని 120 మంది విద్యార్థులకు ఉచితంగా జాతీయ పతాకాన్ని అందించినట్టు తెలిపారు. హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్ని కోర్స్ లపై 50శాతం ఫీజులో రాయితీ అందిస్తునట్లు వేముల శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ మాస్టర్ డైరెక్టర్ వేముల కుమార్ , సిబ్బంది సంగి సురేందర్, ఏకుల సాగర్ పాల్గొన్నారు.

వరద నష్టం నివేదిక సమర్పించాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వరద నష్టం అంచనాపై అధికారులు, ప్రజాప్రతినిధులుతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయాశాఖల సంబంధిత అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో జరిగిన నష్టం అంచనాను అధికారుల దష్టికి తీసుకురావాలని ఎంపీటీసీలు, సర్పంచులను కోరారు. గ్యాస్ సిలిండర్లు అధికరేట్లకు అమ్ముతున్నారని కాళేశ్వరం ఇతర గ్రామాల నుండి ఫోన్ ద్వారా విన్నవించగా సదరు జీసీసీ మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనాలు బిల్డింగులు ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయని పీఆర్ ఇంజనీర్లపై ఆగ్రహంవ్యక్తం చేశారు. మహాదేవపూర్, పలిమల మండలాల్లో జీసిసి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాణి బాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఇన్‌చార్జి తాసిల్దార్ కష్ణ, ఎంపీటీసీలు దుర్గయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

లయన్స్ సేవలు అభినందనీయం : మాజీ ఎంపీ సీతారాంనాయక్

నవతెలంగాణ - ములుగు



ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూజారి రఘు సారథ్యంలో అత్యంత వరద ముంపు ప్రాంతాలయిన కొండాయి, మాల్యాల, దొడ్ల గ్రామాల వరద బాధితులకు నీళ్ల డ్రమ్ములు, వాటర్ క్యాన్లు, బకెట్లు, లుంగీ తువ్వాలు వంటి నిత్యావసర వస్తువులు 75 కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల విలువ గల వస్తువులు అందజేశారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొండాయి ముంపు ప్రాంతాల వారికి ములుగు లయన్స్ క్లబ్ వారు సహకారం అందించడం అభినం దనీయమనీ అన్నారు. ఇటువంటి సేవలు ఎన్నో చేయాలని పిలుపునిచ్చారు. ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూజారి రఘు మాట్లాడుతూ వరద బాధితులకు క్లబ్ సభ్యుల సహకారంతో వస్తువులు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్, కోశాధికారి కొండి సాంబశివ, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాద్ రావు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు కొట్టే రాజిరెడ్డి,వివేకానందపురం క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, ములుగు క్లబ్ సభ్యులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సేవా సాయం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు రావడంతో ముంపుకు గురైన ములుగు జిల్లా ఊరట్టం, తాడ్వాయి మండలం ప్రజలకు భూపాలపల్లి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు, డబ్బులు పంపిణీ చేసి ఆదుకున్నారు. సేవా సమితి అధ్యక్షురాలు బళ్ళారి మాధవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 60 కుటుంబాలకి కుటుంబానికి 500 రూపాయల చొప్పున డబ్బులు, నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం శ్యాంప్రసాద్, లేడీస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ మణి, సేవా సెక్రెటరీ లక్ష్మి సేవాసభ్యులు అరుణ, కవిత, సేవ కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని బంగ్లాపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా సర్పంచ్ కరాబు రజిత యువరాజ్ అధ్యక్షతన జీపి సెక్రటరీ అనూష ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయుడు ఓరుగంటి రవీందర్ సమక్షంలో శుక్రవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న కళను బయటకు తీయడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు పాసులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్



ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్ కళాశాలను భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి శుక్రవారం సందర్శించి కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ... దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థుల కోసం కాళేశ్వరం అంబటిపెల్లి, సూరారం, ఏనకపల్లి, రాపల్లికోట, బెగులూరు గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థుల కోసం రెండు ఆర్టిసి బస్సులను నడుపుతున్నట్టు తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఉండే ప్రజలు కూడా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని తెలిపారు. విద్యార్థులకు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి, సందీప్ ప్రిన్సిపాల్ విద్యార్థులకు బస్ పాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసయ్య మరియు అధ్యాపకులు ప్రసాద్, సమ్మయ్య,సదాశివ్, రమేష్, సదానందం, సంధ్య శ్వేత, రమాదేవి, పిన్నయ్య పోచయ్య నాగలక్ష్మి పాల్గొన్నారు.

గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ యుద్ధ నౌక ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో శుక్రవారం 2వ వార్డు సభ్యుడు బండి స్వామి ఆధ్వర్యంలో గద్దర్ సంతాప సభను కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య అధ్యక్షతన నిర్వహించి, గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. సభ నిర్వహించిన బండి స్వామిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారుల, ఉద్యమ కారులు, పాత్రికేయులు, ప్రజాప్ర తినిధులు మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, ప్రత్యేక తెలంగాణ సాధనలో తనదైన ముద్ర వేసిన ఆయన సేవలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సత్తయ్య, మమత నర్సయ్య, విజయ నాగేశ్వర్ రావు, సీనియర్ అడ్వకేట్ రఘోత్తమ్ రెడ్డీపీ, మంథని మార్కెట్ డైరెక్టర్లు రాజేశ్వర్ రావు, అజ్మీరా సమ్మయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,జిల్లా ఉపాధ్య క్షుడు ముడుతనపల్లి ప్రభాకర్,మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పార్వతమ్మమిణుగు నగేష్, ఉద్యమ కారులు పోలోజు సత్యనారాయణ, పులిగంటి రాములు,ఎమ్మార్పీఎస్ నాయకులు కేశారపు నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం బెగులూరు గ్రామపంచాయతీలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ తదితర విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన 53మందిని పరీక్షించి, ముగ్గురు జ్వరపీడితులకు రక్త నమూనాలు సేకరించి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి అందరికి మందులు పంపిణి చేశారు. అనంతరం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సమ్మక్క, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం సీహెచ్ సుశీల, పంచాయతీ కార్యదర్శి దామోదర్, ఆశా వర్కర్ స్వప్న రాధిక, యశోద పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కిశోర అమృతాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మూడు, నాలుగు, ఐదవ అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడేండ్ల నుంచి ఆరేండ్ల పిల్లలకు ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీకి సంబంధించిన ప్రీస్కూల్ కిట్ గురించి వివరించారు. ఎంపీటీసీలు కట్కూరి పద్మ, అనిల్, హై స్కూల్ హెచ్ఎం శ్రీరాం రఘుపతి, ప్రైమరీ స్కూల్ టీచర్ నవత, అంగన్‌వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి ఆయాలు పద్మ, వినోద, శైలజ ఎక్కువ సంఖ్యలో మహిళలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకుడు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వేమునూరు చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం సర్పంచ్ వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మాడ గెస్ట్ హౌస్‌లో మంథని ఎమ్మెల్యేదుదిల్ల చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకుల ప్రవర్తన మంచిగా లేకకాంగ్రెస్ పార్టీలో చేరినట్టుతెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ -మహాముత్తారం

సీఎం ఆర్ ఎఫ్ మంజూరైన ద్వారా చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. శుక్రవారం మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వార మంజూరైన మహా ముత్తారం మండలంలొని యామాన్‌పల్లి మహా ముత్తారం గ్రామాలకు చెందిన జోడు రవికి రూ.52500, చకినాల బానయ్యకు రూ.8500 విలువైన చెక్కులను మండల నాయకులు రత్నం సడవలి, లింగమల్ల దుర్గయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామోజీ మండల ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెరవేరనున్న జిల్లా జర్నలిస్టుల కల...

కలెక్టర్ ను కలిసిన టీయూడబ్ల్యూజే నేతలు

64 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితా అందజేత...

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జిల్లా జర్నలిస్టుల కల అతి త్వరలోనే నెరవేరనుంది. టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఇతర జిల్లాలో ఇచ్చిన జీవో తో కూడిన ప్రొసిడింగ్ కాపీని కూడా ఇవ్వడం జరిగింది. దీంతో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తప్పకుండా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. రెండు చోట్ల స్థలాలను గుర్తించామని, జర్నలిస్టులు కోరుకున్న చోట ఇళ్ళ స్థలాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే నేతలు కృతజ్ఞతలు తెలిపి, 64 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను కలెక్టర్‌కు అందించారు.

అతి త్వరలో పట్టాలు అందిస్తాం: ఎమ్మెల్యే

జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ పై ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చివరగా ఆయన మాట్లాడుతూ జర్న లిస్టులకు తప్పకుండా ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే పట్టాలు అందజే స్తామని భరోసా ఇచ్చారు. ఇళ్ల సలాల పంపిణీలో సానుకూలంగా స్పందించిన. కలెక్టర్ మరియు ఎమ్మెల్యేకు జర్నలిస్టులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, టెంజు జిల్లా అధ్యక్షుడు సంపత్, రాష్ట్ర నాయకులు అల్లం హరి, మంతెన సమ్మయ్య ఎర్రం సతీష్ కుమార్, సుధాకర్, తిక్క ప్రవీణ్, చిరంజీవి, జగన్, రంజిత్, రాంబాబు, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకన్న, రవి పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రిపై సమగ్ర విచారణ జరపాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ఆసుపత్రి పై సమగ్ర విచారణ జలపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలోని వంద ఆస్పత్రిలో సరిపడా వైద్య సిబ్బంది. సరైన సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. టాయిలెట్స్, బాత్రూమ్స్ కూడా సరిగా లేవని వెయిటింగ్ హాల్లో సరిపడా కుర్చీలు లేక అనారోగ్యంతో వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పే రూమ్స్‌లో సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని అన్నారు. సీబీసీ లాంటి టెస్టులు చేయించుకోవడంలోను ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. రోగులు చాలా సమయం నిరీక్షించాల్సి వస్తుందన్నారు. డెంగ్యూ లాంటి టెస్టులు చేయడానికి ల్యాబ్ లో కొన్ని టెస్టులకు ఎక్విప్మెంట్స్ లేవని తప్పనిసరి పరిస్థితులలో ట్యాబ్లెట్లతో సహా ప్రైవేటు కేంద్రాల్లో తీసుకురావాల్సి వస్తుందన్నారు. వైద్యశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని గతంలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల చాలా శిశు మరణాలు జరిగాయని అన్నారు. తక్షణమే వంద పడకల ఆస్పత్రి పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి హకీమ్ సోషల్ మీడియా ఇన్‌చార్జి అయినాల ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు



రెవెన్యూ,హౌసింగ్ బోర్డు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రములో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను వీఆర్ఓలను వేరే శాఖలకు పంపించి రెవెన్యూ వ్యవస్థతో పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. వీఆర్ఏల సర్దుబాటు ఆపాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోకుండా వీఆర్ఏల సర్దు బాటు చెయ్యడం ఎంత వరకు సబబు అని రాష్ట్ర వ్యాప్తంగా 16,758 మంది వీఆర్?ఏలను వారి విద్యార్హతలకు అనుగుణంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో లోయర్ గ్రేడ్ సర్వీస్, రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం రిటైర్మెంట్ వయసు దాటిన మరో 3,797 మంది వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని నిర్ణయించారన్నారు. కానీ చట్టాలు, సర్వీసు రూల్స్‌కు విరుద్ధంగా సర్దుబాటు ప్రక్రియ జరిగిందని, రూల్స్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకొని రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మూసిన పెల్లి కుమార్ గౌడ్,జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల కుమార్,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,బీసీ సెల్ మండల అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్ పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నల్లబెల్లి

అనారోగ్యంతో మనస్థాపం చెందిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొండైలుపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం ఎద్దు కుమార్ (45) వ్యవసాయంచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. గత ఏడాదిగా మద్యానికి బానిసై అనారోగ్యంపాలుకావడంతో ఏ పని చేయలేక ఇంటి వద్ద ఉంటున్నాడు. గురువారం ఇంటివద్ద ఎవరులేని సమయంలో గడ్డిమందు తాగి ఇంటిముందు వాంతులు చేసుకోవడంతో చుట్టుపక్కల వారు గమనించి మృతుడిభార్య సునీతకు తెలుపగా వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ పేర్కొన్నారు.

మండలానికి చేరుకున్న స్పోర్ట్స్ కిట్లు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మే నెలలో సీఎంకప్ క్రీడా పోటీలను నిర్వహించింది. గ్రామ,మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 2, 025 టీషర్ట్‌లు, క్రికెట్, వాలీబాల్, డిస్కు త్రో, నెట్, సైకిల్‌పంపు, డంబెల్స్, టెన్నికాయిట్ రింగ్, స్కిప్పింగ్‌రోప్, స్టాప్‌వాచ్‌లతో కూడిన 27 కిట్లులను సరఫరా చేయగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిలువ చేశారు. వాటిని ఆగస్టు 15న క్రీడాకారులకు పంపిణీ చేయడానికి అధికా రులు ఏర్పాటు చేస్తున్నారు. క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్స్, టీషర్టు పంపిణీ చేయడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-పర్వతగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయ మని రిటైర్డ్ సీపీ, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నాయకులు కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని గోరు గుట్టతండాలో శుక్రవారం జరిగిన గిరిజన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ పద్ధతులు చాలాబాగుంటాయని గిరిజనదేవతలు సేవాలాల్ మేరమయాడిలను గిరిజనులు అధికంగా పూజిస్తారన్నారు. గిరిజన సోదరులు సోదరీ మణులకు తేజు ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చే విధంగా ప్రతిఒక్క గిరిజన సోదరుడు కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ వచ్చే 90 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవులు, జిల్లా కనకయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సోమారం ఎంపీటీసీ లావుడియా సరోజిన, పంతులు, గోరు గుట్ట తండా పార్టీ అధ్యక్షులు వాగ్యనాయక్, తండపెద్దలు సోమ్లా నాయక్, కంటెం సుధాకర్, నరెడ్ల సూరయ్య, మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు బానోతు వీరమ్మ, విజయలక్ష్మి, కళ్యాణ్‌నాయక్, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు సత్తన్న, సీనియర్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని గోపనపల్లికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్ బెల్లం దుడాలు శుక్రవారం మృతిచెందగా కేఆర్ నాగరాజు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి ఎంపీటీసీబొట్ల మహేంద్ర, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గుండా కుమారస్వామి, గోపనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపెల్లి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-కమలాపూర్

వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యాకూబ్‌పాషాకి కమలాపూర్ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్‌ఎం జ్యోతి మాట్లాడుతూ ఎటువంటి రాత పరీక్షలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆరోగ్య భద్రతను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో మా కుటుంబాలకు దూరంగా ఉంటూ ఓ దశలో ప్రాణాలు పోతున్నా కూడా మా ప్రాణాలకు తెగించి ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశామని పేర్కొన్నారు. వైద్యుల మాదిరిగానే తమకు కూడా వెయిటేజ్ ఇచ్చి క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్‌లు ప్రమీల, సరిత,సమీరా,ల్యాబ్ టెక్నీషియన్ కాపర్తి చంద్రమౌళి, ఈసీ ఏఎన్‌ఎం మల్లమ్మ, సెకండ్ ఏఎన్‌ఎంలు జ్యోతి,లావణ్య, సంపూర్ణ, శశికళ, సరోజ, జమున, ఈసీజీ టెక్నీషియన్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరిని కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-పర్వతగిరి

రేషన్ డీలర్ల కమిషన్ పెంచుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపట్ల వర్ధన్న పేట నియోజకవర్గ రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన రేషన్‌డీలర్లు శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడారు. రేషన్ డీలర్ల కమీషన్‌ను క్వింటాకు రూ.70లు నుంచి రూ.140లకు పెంచడం హర్షణీయమన్నారు. అలాగే డీలర్లకు 5 లక్షల బీమా, ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ రేషన్ డీలర్ల పక్షాన సీఎంకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ఆయుష్మాన్ భారత్ కార్డు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నెక్కొండ

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డును పొందినవారు భారతదేశంలో ఎక్కడైనా ఉచితంగా వైద్యం సేవలు సద్వినియోగ పరచుకోవచ్చని నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తన్వీర్ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పొందడానికి ప్రతిపౌరుడు ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబర్, తప్పనిసరిగా ఇవ్వాలని, ఆధార్ కార్డు అప్డేట్ అయి ఉండాలన్నారు. స్థానిక ఏఎన్‌ఎంవద్ద సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో సైతం నమోదు చేసుకోవచ్చన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షుగర్, థైరాయిడ్ ,రక్తపరీక్ష, కిడ్నీ, కొలెస్ట్రార్ తదితర పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని డాక్టర్ తెలిపారు. ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు ఈ నమూనాలను తీసుకొని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తామని, ఇందుకోసం ప్రభుత్వం ఒక వాహనాన్ని సిద్ధం చేసిందని, ప్రతిరోజు పరీక్షల నమూనాలు పంపిస్తున్నామన్నారు. పరీక్షల రిపోర్టు మరుసటిరోజు పేషంట్ ఫోన్ నెంబర్‌కు సమచారం వస్తుందన్నారు. నేరుగా హాస్పిటల్లో తీసుకోవచ్చన్నారు. పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొచ్చుకోవాలన్నారు.

జీతం కోసం ఆసుపత్రి ముందు ధర్నా



నవతెలంగాణ-హసన్‌పర్తి

జీతం కోసం ఓ చిరు ఉద్యోగి శుక్రవారం ఆసుపత్రి ముందు ధర్నాకు దిగింది. ప్రభుత్వ ఆసుపత్రికి తాళంవేసి ఆందోళనకు దిగింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన తారా గత కొన్నేళ్లుగా హసన్‌పర్తి యూపీహెచ్‌సీలో స్వీపర్‌గా పనిచేసింది. కరోనా కష్టకాలంలో రోగులకు, వైద్యులకు సేవలందించింది. ప్రాణాలకు తెగించి పాచీ పనిచేసింది. చేసిన పనికి జీతం ఇవ్వకుండా ఆసుపత్రి సిబ్బంది తారాను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆమె ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగింది. ఆసుపత్రికి తాళం వేసి జీతం ఇచ్చే వరకు వైద్య సిబ్బందిని ఆసుపత్రిలోనికి అనుమతించనని భీష్మించుకుకూర్చుంది. పలుమార్లు ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, వైద్య అధికారులకు మొరపెట్టుకున్న తనకున్యాయం జరగడం లేదని కన్నీటి పర్యంతమైంది. ఆసుపత్రికి వచ్చిన రోగులు సైతం తారా పరిస్థితిని చూసి జాలి పడ్డారు కాని పనిచేయించుకున్న వైద్యఅధికారులు, ప్రజాప్రతినిధులకు మాత్రం జాలి కలగకపోవడంపై పలువురు విస్మయానికి గురయ్యారు. విషయం తెలిసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ స్పందించి తప్పకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చేసిన పనికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. తారా తన ఆందోళనను విరమించుకుంది. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

మహిళా సాధికారతకు నాడు ఎన్టీఆర్.. నేడు కేసీఆర్



మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే నా సంకల్పం

కుటుంబాలను మహిళలే పెద్ద దిక్కుగా నిలవాలి

మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుంది..

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-రాయపర్తి

మహిళలందరూ ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆర్థిక స్వావలంభన, మహిళా సాధికారత ఏర్పడుతుందని నాడు ఎన్టీఆర్ కృషి చేస్తే నేడు కేసీఆర్ వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయపర్తి, కాట్రపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం మంత్రి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తే, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఆయా మహిళా సంఘాలు బలోపేతమయ్యాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే మహిళలు అధిక మొత్తంలో వడ్డీ లేని రుణాలు అందాయని వివరించారు. మహిళలను ఆర్థికంగా అభివద్ధి పరచడానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాలకు మహిళలని లబ్దిదారులుగా నిర్ణయించిన విషయాన్ని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు వరంగల్ టెక్స్ టైల్ పార్కులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని.. సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేద మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడానికి స్వయం ఉపాధి మార్గాలను చూపెడుతున్నాము అన్నారు. మహిళలు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో కుటుంబ పోషణ, పిల్లల సంరక్షణ సమస్యగా మారే ప్రమాదం ఉంది కనుక వారికి ఎర్రబెల్లి ట్రస్ట్ అండగా నిలుస్తుంది అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మహిళల సాధికారతకు ఎప్పుడు ముందుంటా అని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, రైతుబంధు మండల మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, ఎర్రబెల్లి ట్రస్ట్ కో-ఆర్డినేటర్ పంజా కల్పన, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, కాట్రపల్లి సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎంపీటీసీలు ఐత రాంచందర్, సంధ్య సోమనాథం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు ఎండీ నాయిమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

రానున్న ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించి, విజయవంతం చేయడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ తెలిపారు. కలెక్టరేట్, కాన్ఫరెన్స్ హాలు నందు సెక్టోరల్ అధికారులకు, పోలీస్‌సెక్టార్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన ఆదేశాలను గురించి అధికారులు స్పష్టంగా తెలుసుకొని ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో ఎన్నికల విధులను నిర్వహించినప్పటికి ఇప్పుడు నిర్వహించే ఎన్నికల విధులను కొత్తగానే భావించాలని, పోలింగ్‌రోజు డైరీ నమోదు, పోలింగ్ ముందు రోజు నుండి పోలింగ్ రోజు ఉదయం నిర్వహించే మాక్ పోల్ వరకు స్పష్టంగా విధులను గురించి తెలుసుకొని ఉండాలన్నారు.మీకు కేటయించిన పోలింగ్ కేంద్రాలను ముందుగానే సందర్శించి అందులోఉన్న ఏర్పాట్లను గురించి తెలుసుకో వాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట అప్రమత్తంగా వ్యవహ రించాలని, ఎన్నికల నిర్వహణపై పై అధికారులకు సరైన సమాచారాన్ని అందిం చాలని, క్షేత్రస్థాయిలోసంబంధిత అధికారులతో సమావేశాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహెందర్ జి, ఆర్డీఓ పరకాల కె శ్రీనివాస్, ఆర్‌డిఓ హనుమకొండ ఎల్. రమేశ్, డిసిపి(సిజడ్) బారి పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి జీవితంలో పుస్తక పఠనం భాగం కావాలి



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్

ఘనంగా 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ

ప్రతివ్యక్తి జీవితంలో పుస్తక పఠనం భాగం కావాలని హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ కోరారు. శుక్రవారం హనుమకొండ బాప్టిస్ట్ చర్చ్ కాంప్లెక్స్‌లోని ఏ-జెడ్ మెడికల్ షాప్ పక్కన 'నవ తెలంగాణ' పబ్లిషింగ్‌హౌస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ అజీజ్‌ఖాన్ ముందుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరూ 'నవతెలంగాణ' పుస్తక ప్రవేశంలో పుస్తకాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పుస్తక పఠనం వలన ప్రతివ్యక్తి జీవితంలో విజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులు కూడా మహనీయుల పుస్తకాలు చదివి ప్రేరణపొంది విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. 'నవతెలంగాణ' బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబుమాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ప్రతి పుస్తకంపై 0 నుండి 20శాతం వరకు రాయితీ ఉంటుందని ఈ ప్రదర్శన ఈనెల చివరి వరకు కొనసాగుతుందని పుస్తకాలు కావలసినవారు సెల్ ఫోన్ నంబర్ 94900 99197 కు ఫోన్ చేసి పుస్తకాలు కొనుగోలు చేయవచ్చని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, 'నవ తెలంగాణ' పత్రిక జిల్లా మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు, నవచేతన బుక్ హౌస్ మేనేజర్ నాగరాజు, లెక్చరర్ మురళి, మెడికల్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ నారాయణ, చరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఎంపీవో విచారణ



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బోటిమీదితండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులను దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, కుటుంబ సభ్యులనే మల్టీపర్పస్ ఉద్యోగులుగాకొనసాగిస్తూ, గ్రామ పంచాయతీ సమావేశాలకు పాలకవర్గా నికి సమాచారం అందించడం లేదని గత నెల 31న ఆగ్రామ ఉపసర్పంచ్ మూడు కిషన్, గ్రామస్తులు భూక్య భాను, రాము, రమేష్‌లతోపాటు వార్డు సభ్యులు గ్రీవెన్స్‌సెల్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో భాగంగా మండల పంచాయతీ అధికారిని విచారణ చేపట్టాలని పై అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీవో పసరగొండ రవి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా సర్పంచ్ తమ కుటుంబ సభ్యులనే మల్టీపర్పస్ వర్కర్లుగా నియమించుకొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సమావేశాలకు ఎలాంటి సమాచారం అందించడం లేదని నిబంధనలకు విరుద్ధంగా బోటి మది తండా గ్రామంలో నిర్వహించాల్సిన గ్రామ పంచాయతీని గొల్లగూడెంతండాలో గ్రామపంచాయతీ పరిపాలన కొనసాగిస్తున్నారు. నిధుల విడుదలలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల జాయింట్ సంతకాలు ఉండాల్సి ఉన్నప్పటికీ సంతకాన్ని ఫోర్జరీ చేసి చెక్కుల ద్వారా నిధులను విడుదల చేశారని తెలుపుతూ ఉపసర్పంచ్ మూడు కిషన్ రాతపూర్వకంగా విచారణ అధికారి రవి కి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ సమావేశాలకు పాలకవర్గంలో ప్రజలచే ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు సైతం సమాచారంలేకుండానేసమావేశాలు నిర్వహించినట్లు నివేదిక రూపొందించారని పలువురు వార్డుసభ్యులు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది.

ఆవాస గ్రామమైన గొల్లగూడెం తండాలో గ్రామపంచాయతీని ఏర్పరచుకొని గ్రామ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టకుండానే నిధులను విడుదల చేసుకున్నారని విచారణలో గ్రామస్తులు ఆరోపించినట్లు సమాచారం.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బోటిమీదితండా గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తుల సమక్షంలో గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అంశాలపై రాతపూర్వకంగా వివరాలను సేకరించిన జరిగిందని తదుపరి చర్యల నిమిత్తం గ్రామపంచాయతీ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి పూర్తి నివేదికను ఉన్నత అధికారులకు అందజేయడం జరుగుతుందని విచారణ అధికారి ఎంపిఓ రవి తెలిపారు.

రాజకీయాలు ఓట్లకోసం కాదు : ఎమ్మెల్యే నన్నపునేని



నవతెలంగాణ-మట్టెవాడ

మైనార్టీల అభివృద్ధికి తను ఎల్లవేళలా కృషి చేస్తున్నానని ఈ నియోజకవర్గంలో మైనారిటీల కోసం పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేనీ నరేందర్ అన్నారు. వరంగల్ 24వ డివిజన్ మౌలాలిలోని మౌలాలి దర్గా మసీదు వారితో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ పిల్లలు గొప్పగా చదువుకోవాలని మూడు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈద్గాలు,మజీద్,షాదీఖాన,అషుఖానా,జెండా గద్దెలు అన్నింటికీ నిధులు కేటాయించి పనులు జరుగుతున్నాయని మైనార్టీల ఎదుగుదలకు, అభివృద్ధికి కేసీఆర్ సర్కారు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. రాజకీయాల కోసము ఓట్ల కోసము తాను ఎప్పుడు ప్రాకులాడనని ఈ నియోజకవర్గ అభివృద్ధి తనమొదటి ఏజెండా అని ఎమ్మెల్యే అన్నారు. ఆటోనగర్ గురించి పలువురు అపోహలు సష్టించి గందరగోళానికి గురి చేస్తున్నారని అట్లాంటిది ఏది జరగదని ఆటోనగర్ అక్కడే ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. చౌరస్తా మండిబజార్‌రోడ్లు గత పాలకులు అధ్వాన్నంగా మార్చి వదిలేశారని తాను ఎమ్మెల్యే అయ్యాక బ్రహ్మాండంగా మార్చనని ఎమ్మెల్యే అన్నారు. ఇదే 24వ డివిజన్ లో 4కోట్లతో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఇక్కడి పుట్టి పెరిగిన వ్యక్తిగా ఇక్కడ ఎలా అభివృద్ధి జరగాలనే ఒక విజన్‌తో పని చేస్తున్నామని ఈసారి ఇన్ఫ్రాస్ట్రక్టర్ పూర్తి చేసి కంపెనీలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు మీరే వివరించాలని ఎమ్మెల్యే కోరారు. మౌలాలిమజీద్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని,నిధులు కేటాయిస్తానని గొప్పగా అభివద్ధి చేసుకుందామని వారికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్విశిరీష్,ఆర్టీఏ మెంబెర్ గోరంట్ల మనోహర్,డివిజన్ అధ్యక్షులు పందికొండ శివ రాజ్,దాచేపల్లి సీతారాం, మజీద్ అధ్యక్షులు అంజద్ అలీ,ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖదీర్ అంజద్, ఎం.ఎ.నయీమ్,రహీస్ అహేమ్మద్, ఖాజా, సయ్యద్ అంజద్,అంజాద్ హిదేయత్ మజీద్ కమిటీ హాజరయ్యారు.డబుల్ బెడ్రూంలో కేటాయించాలని ఎమ్మెల్యేలను కలిసిన వికలాంగులు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌వికలాంగుల ఆసరా పింఛన్ అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అలాగే తూర్పు నియోజకవ ర్గంలో డబుల్ బెడ్ రూములు వికలాంగులకు కేటాయించాలని కోరుతూ శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ను కలిసి వినతి పత్రాన్ని వికలాంగులు అందజేశారు.

ఈ సందర్భంగా రెండు పడకల గదుల నిర్మాణంలో వికలాంగులకు సముచిత న్యాయం కల్పిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వికలాంగులకు హామీ ఇచ్చారు.

వరద నివారణకు శాశ్వత పరిష్కారం : ఆరూరి

వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సార్ నగర్‌లో వరద నివారణకు రూ.5 కోట్ల నిధులతో శాశ్వత పరిష్కారం చేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన బాధితులకు ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సార్ నగర్‌లో ఇప్పటికే రూ.10 కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వరద నీరు నివారణకు కట్టకు ఇరువైపుల రూ.ఐదు కోట్ల నిధులతో సిసి డ్రైనేజీ కాలువల నిర్మిస్తున్నామని, అదేవిధంగా మహిళలకు కమ్యూనిటీ హాల్, ప్రభుత్వ పాఠశాల, మిగిలిన సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి మరో రూ.3 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, ఎస్సార్ నగర్ శాఖ అధ్యక్షుడు పసులారి మల్లయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి, సీనియర్ నాయకులు మచ్చర్ల స్టాలిన్, అజాం, జంగం రాజు, పత్రి సుభాష్, కొంగర సుదర్శన్, ఈర్ల రాజేందర్, పత్రి రాజా పోశాలు, పిట్ట నగేష్, రంగరాజు విజయ, ఈర్ల రాజు, ఆర్యూర్ కుమార్, డాక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక దళిత నాయకులకే ఎంపీ సీటు కేటాయించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

బీజేపీలో పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు అసెంబ్లీ, ఒకటి ఎంపీ రిజర్వుడు ఎస్సీ స్థానాలు స్థానిక దళిత నేతలకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎన్నికల సహాయ ఇంచార్జి సునీల్ బన్సల్ ను హనుమకొండ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఓబిసి జాతీయమెంబర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎస్సీ మోర్చా నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక మార్టిన్ లూథర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ వచ్చిన ప్రతీసారి పార్టీలో పనిచేస్తున్న స్థానిక దళితులను కాదని బయట నుండి వచ్చిన స్థానికేతురులకు టికెట్లు కేటాయిస్తున్నారని, బయటి వ్యక్తులు ఎన్నికల్లో ఓడిపోగానే వారి ముఖం కనిపించడం లేదన్నారు. అలాంటిది మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండాలంటే 30ఏళ్లుగా బీజేపీలో పనిచేస్తున్న సీనియర్ దళిత నాయకులను గుర్తించి రిజర్వుడు స్థానాల్లో అవకాశం కల్పించాలని అన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌లకు బీఎల్‌వో విధులు వద్దు



నవతెలంగాణ-నర్సంపేట

అంగన్‌వాడీ టీచర్‌లకు బీఎల్‌వో విధులను వేయవద్దని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతీ కోరారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీ మాట్లాడుతూ ఐసీడీఎస్‌లో అంగన్‌వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాలుగా నిర్వస్తున్నామని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌చార్ట్ ప్రకారం విధులను నిర్వహించాల్సి వస్తుందన్నారు. బీఎల్‌వో విధులు అదనపు పనిభారం అవుతుందని వెంటనే మినహాయింపు ఇవ్వాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం పోషన్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ రెండుయాప్‌లలో సర్వేసుని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు, ఆరోగ్యలక్ష్మీ సేవలు, పిల్లల పెరుగుదల పర్యవేక్షణలతోపాటు శాఖాపరమైన ఇచ్చే పలురకాల పనులను చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘకాలంగా అంగన్‌వాడీ టీచర్‌లు వయస్సు పైబడిన వారు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలను అర్థం చేసుకొని బీఎల్‌వో విధులను మినాహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నర్సంపేట ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి గొర్రెరాధ, బత్తిని శిరీష, మండల ప్రధాన కార్యదర్శి డీ.రమాదేవి, నాయకులు సుగుణ, దనలక్ష్మీ, జ్యోతి, ఎస్తేర్, కవిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.


జీపీ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని ఇందిరానగర్‌లో రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీ ఏర్పడడం ద్వారా గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని ప్రజలందరూబాగుండాలి అనేదే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరిస్వామి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ కడారి రమాప్రసాద్, ఎంపిటిసి బొంకూరి రజిత రవీందర్, సమ్మ య్యగౌడ్, ఉపసర్పంచ్ చేరాలు, సందీప్, శ్రీలత, హిమజ, పిట్టల మహేందర్, గుండా ప్రతాప్‌రెడ్డి, వేములశ్రీనివాస్, దుగ్యాన్ని సమ్మయ్య అల్లకొండ రాజు, మహిపాల్ రెడ్డి, ఈరా కమలాకర్, అంబాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-పరకాల

రోడ్డు ప్రమాదంలోఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యా హ్నం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన బలేరావు వీరారావు (50) పని నిమిత్తం పరకాల అంబేద్కర్ సెంటర్ నుండి యూనియన్ బ్యాంక్ సమీపం నుండి వెళ్తుండగా హనుమకొండ నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీబస్సు వేగంతో ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంతో కింద పడడంతో గుర్తించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు.

పాలకుర్తి సోమన్న హుండీ ఆదాయం రూ.17.21 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.17 లక్షల 21 వేల 328 వచ్చినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2023 మార్చి 16 నుంచి 2023 ఆగస్టు 11వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 150 రోజుల ఆదాయాన్ని శుక్రవారం ఆలయ కళ్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర్ బి.సుమతి పర్యవేక్ష ణలో లెక్కించారు. ఈసందర్భంగా ఈవో లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఆలయ హుండీ లెక్కింపులో అమెరికా కరెన్సీ నోట్లు 26 (291 డాలర్లు), సింగపూర్ చెందిన 1(2డాలర్లు) కరెన్సీ నోట్లు వచ్చాయని తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ధర్మకర్తలు కె.నరసింహారెడ్డి, ధరావత్ యాకుబ్‌నాయక్, చిదురాల సంధ్యారాణి ధనుంజయ, సిబ్బంది, మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీల లెక్కింపు

నవతెలంగాణ-నర్సింహులపేట



మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర దేవస్థానం నందు దేవాదాయ శాఖ మహబూబాబాద్ జిల్లా పరిశీలకురాలు నందనం కవిత .పర్యవేక్షణలో శ్రీ స్వామివారి ఐదు హుండీలు శుక్రవారం విప్పడం జరిగింది. ఇట్టి హుండీల నందు నగదు రూ.1,50,475 రాబడి వచ్చినట్లు కవిత తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కె.వేణుగోపాల్, చైర్మన్ బొల్లం రమేష్‌బాబు, ధర్మకర్తలు భూక్య వీరు, తాడబోయిన వెంకన్న, కె.వెంక టేశ్వర్లు దేవాలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, అర్చకులు శ్రీనందన కుమారాచార్యులు, మహబూబాబాద్ పట్టణానికి చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత కేసీఆర్‌ది



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మండల ముస్లిం మైనార్టీలతో శుక్రవారం జరిగిన సమావేశంలో మహబూబాబాద్ శాసన ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముస్లిం మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప సీఎం కెసిఆర్ అని , కొత్త కొత్త పథకాలతో పేదరికాన్ని పారదోలిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్, కుట్టు మిషన్లు, ముస్లింబంధు ఇస్తూ ముస్లిం పిల్లలు గొప్పగా చదివే అవకాశం కల్పించి పండుగలకు సాయం చేస్తూ మత సామరస్యాన్ని పెంపో ందిస్తున్న గొప్ప సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్ర మోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, నీలం దుర్గేష్, దామరకొండ ప్రవీణ్, నవీన్ రెడ్డి, నజీర్ అహ్మద్, కముటాం శ్రీను, యాకు బ్‌రెడ్డి, బి.మహేం దర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అండగా నిలవాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రేషన్ డీలర్ల సమస్యలు గుర్తించి వారి కమిషన్ పెంచిన ముఖ్యమంత్రి కేసీ ఆర్‌కు రేషన్ డీలర్లు అండగా నిలవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం రేషన్ డీలర్లు మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను కలిశారు కమిషన్‌ను క్వింటాకు 70 రూపాయల నుంచి 140 రూపాయలకు పెంచినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించి నందుకుగాను ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంభం యాదగిరి, ప్రధాన కార్యదర్శి బీర్రు వెంకట్ నారాయణ, కోశాధికారి ముంజల యాకన్న, మండల అధ్యక్షులు జిన్నారపు రామచందర్‌రావు, బానోత్ శంకర్, సురుగు వెంకన్న, గుగులోత్ వేణుగోపాల్, సూతరపు వెంకన్న, ఆకుతోట శ్రీనులు ఉన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు



గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో మండలంలోని గుండంరాజుపల్లి గ్రామస్తులు భీమ్లాతండా వరకు తార్‌రోడ్డు పనులకు రూ.2 కోట్లు మంజూరు చేసినందుకుగాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి పల్లె, తండాకు తారు రోడ్లు వేసామన్నారు. రవాణా సౌకర్యాలు బాగున్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. బీఆర్ఎస్ 9 సంవత్సరాల పాలనలో ప్రతి పల్లే, తండా రూపురేఖలు మారాయన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. గృహలక్ష్మి పథకంతో అర్హులైన ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి, గంగన్న, శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

13న టీయూడబ్ల్యుజే(ఐజేయూ) ద్వితీయ మహాసభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో జరుగుతుందని, ఈమహాసభకు యూనియన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండి సంపత్‌కుమార్ కోరారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం ముందుండి పోరాడుతున్న టీయుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా బలమైన శక్తిగా ముందుండి కృషి చేస్తున్నదన్నారు. భవిష్యత్తులో కూడా సంఘం పటిష్టంగా ఉండేందుకు సంఘ సభ్యులు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీన ఆదివారం ఉదయం 10గంటలకు జరుగు మహబూబాబాద్ జిల్లాలోని టీయూడబ్ల్యుజె(ఐజేయూ) సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణనాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని, ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను శుక్రవారం ఢిల్లీలో కలిసి పాలకుర్తి నియోజకవర్గం నుండి తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ తెలిపారు. తన సీనియారిటీని దృష్టిలో పెట్టుకుని పాలకుర్తి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరినట్లు, దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, పాలకుర్తిలో కష్టపడి పని చేయాలని ముగ్గురు ఎంపీలు తనకు సూచించినట్లు డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఆయన వెంట ఆయన సతీమణి మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎర్రవల్ల సుధాకర్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్‌లు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే నా సంకల్పం: మంత్రి ఎరబ్రెల్లి





నవతెలంగాణ-తొర్రూరు

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే నా సంకల్పమని, మహిళలు వారి కుటుంబాలను వారే సాధుకునే స్థాయికి రావాలని, మహిళలు బాగుపడితే ఆ కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించి, పరిశీలించి, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రవెల్లి మాట్లాడారు. ఎన్టీఆర్ హయాంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తే, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఆయా మహిళా సంఘాలు బలోపేతమయ్యాయని మంత్రి తెలిపారు. సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలోనే మహిళలకు మహర్దశ ఏర్పడిందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను మంత్రి వివరించారు. మహిళలను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచే విధంగా చేపట్టిన పలు కార్యక్రమాలను మంత్రి మహిళలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాలకు మహిళలని లబ్ధిదారులుగా నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. మొదటగా పైలెట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గం లోని ఉచిత కుట్టు శిక్షణను డ్వాక్రా మహిళలకు ఇప్పించామని, ఆకార్యక్రమం సఫలం కావడంతో ఇప్పుడు తమ ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆసదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రబెల్లి కోరారు. కొడకండ్ల లోను మినీ టెక్స్టైల్ పార్కుని ఏర్పాటు చేస్తున్నామని దీనితో స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరకడమే కాకుండా, బొంబాయి, భీమండి, సూరత్ వంటి నగరాలకు వలస పోయిన వారికి ఇక్కడ పునరావాసం లభిస్తుందని మంత్రి ఎర్రబెల్లి చెప్పారు. మహిళలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి చేస్తున్న కృషిని డ్వాక్రా సంఘాల బలోపేతాన్ని, డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి ఎర్రబెల్లి వివరిస్తూ, రానున్న కాలంలో మహిళలు సీఎం కేసీఆర్ కోసం తన కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు ఆయా మండల పార్టీ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు

రాజకీయాలకు అతీతంగా తాను సేవ చేస్తున్నట్లు, తన వద్ద డబ్బులు లేనప్పటికీ, పలువురు స్నేహితుల సహకారంతో వినూత్నంగా, విశేషంగా సేవా కార్యక్రమాలు తమ ఎర్రబెల్లి ట్రస్ట్ తరఫున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖలమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉచితంగా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ కార్యక్రమం నిర్వహిస్తుండగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో తొర్రూరు పట్టణానికి చెందిన 150 మందికి ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఉషా దయాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్టకాలంలో నిరు పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, తాజాగా యువతకు డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను దిగ్విజయంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు తమ వద్ద డబ్బు లేనప్పటికీ మిత్రులు, శ్రేయోభిలాషులు, తమ కుటుంబ సభ్యులు, తన పిల్లలు ఇస్తున్న డబ్బులతో ఇవన్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. సేవ చేస్తే ప్రజలు మర్చిపోరని తప్పకుండా అండదండలు అందిస్తారని మంత్రి అన్నారు. తగిన సమయంలో తగిన విధంగా స్పందిస్తారని మంత్రి అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని మంత్రి అన్నారు. అందుకే తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటూనే ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తూ ఇవ్వాల మంత్రిగా ఉన్నానని ఇదంతా ప్రజల ఆశీర్వాదమేనని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు తనకి ఎప్పుడు ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయాగ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

దేశానికి మతోన్మాదం ప్రమాదకరం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్

నవతెలంగాణ-జనగామ



దేశానికి బిజెపి మతోన్మాదం ప్రమాదకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో సీపీఎం పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జెండాను ఆవిష్కరించి క్లాసులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయం పూట మతం మతోన్మాదం తరగతిని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ బోధించారు. మధ్యాహ్నం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ భారత ఆర్థిక వ్యవస్థను బోధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని విభిన్న మతాల, సంస్కృతుల, జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, సామరస్యాన్ని దెబ్బ తీసి రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే బిజెపి ఏకరూప పౌరస్మృతి ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నదన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కారం చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందన్నారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికే భావోద్వేగ సమస్యలను ముందుకు తెచ్చింది. మతాల, జాతుల మధ్య విద్వేషం రెచ్చగొట్టి బిజెపి మణిపూర్‌ను తగలబడుతోందన్నారు. మహిళలను ఉద్ధరించడానికి ఏకరూప పౌరస్మృతి తీసుకొస్తామని చెబుతున్న బిజెపి మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తూ మరోవైపు మహిళలను ఉద్ధరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.విభిన్న సంస్కృతులను, జీవన వైవిధ్యాలను ధ్వంసం చేసి, మనువాదాన్ని దేశంపై రుద్దడానికి బిజెపి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. వివిధ మత, జాతి సమూహాలలో ఉన్న ప్రత్యేక పౌర స్మృతులలో ఉన్న అసమానతలను ఆసమూహాలను చైతన్యం చేయడం. ద్వారా తొలగించాలని, బలవంతంగా రుద్దే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ఉమ్మడి పౌరస్మృతిపై 21వ లా కమీషన్ సిఫార్సులను పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల నుండి వస్తున్న వ్యతిరేకతను గమనించి వారిని ఏకరూప పౌరస్మృతి నుండి మినహాయింపు ఇస్తున్నట్లు రహస్య మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇది అత్యంత అవకాశవాదం. బిజెపి మతోన్మాద రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మైనారిటీలు బిజెపి విద్వేష ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రజలలో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈశిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్ సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్ పోత్కనూరి ఉపేందర్, బోడా నరేందర్, చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, మునిగలా రమేష్, గంగాపురం మహేందర్, దేవాదానం కళ్యాణం లింగంబోట్ల శ్రావణ్‌కుమార్, దూసరి నాగరాజు, చీర రజిత, పొన్నాల ఉమా, కొండ వరలక్ష్మిలు హాజరయ్యారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని, బీసీపీ సీతారాం, ఏసిపి దేవేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రఘు చందర్ తదితరులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు, సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను బూత్‌లెవల్ అధికారులతో కలిసి పరిశీలించి ఎన్నికల నిబంధనల మేరకు అన్ని వసతులు ఉన్నాయా లేదా అని సరిచూసుకోవాలని సూచించారు మాస్టర్ ట్రైనర్లతో ఎన్నికల నియమనిబంధనలపై శిక్షణ ఇచ్చామని, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యల గురించి కూలంకషంగా తెలిపామని ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు కార్యక్రమాలు, స్వీప్ యాక్టివిటీస్ చురుకుగా సాగుతున్నాయని ఇంకా ఓటరుగా నమోదు చేసుకొని వారు చేసుకునే విధంగా చర్యలు తీసుకొని నమూనా కేంద్రాల వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వీవీ ప్యాట్స్ కంట్రోల్ యూనిట్స్‌లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్య క్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎన్నికల నియమనిబంధనల మేరకు ప్రతిభాగానికి సంబంధించి నోడల్ అధికారులను నియమించామని పోలీస్ సిబ్బంది భద్రత చర్యలపై పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఈఆర్వోలు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది పోలీస్ సిబ్బంది, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం టెండర్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



2023-24 మద్యం టెండర్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ శివలింగయ్య శుక్రవారం స్థానిక జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో పరిశీలించారు. మద్యం టెండర్ల సేకరణకు సంబంధించిన విష యాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 47 మద్యం దుకా ణాలకు గాను ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు స్వీకరణ జరుగు తుందన్నారు. ఈదరఖాస్తుల స్వీకరణ ఈనెల 18వ తేదీ వరకు కొనసా గుతుందని, 21వ తేదీన డ్రా నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఇప్పటివరకు 60 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. చివరి రోజు దరఖాస్తుల స్వీకరణ సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కుర్చీలు, టెంట్లు, క్యూలైన్లు, తాగునీరు తదితర తగిన ఏర్పాట్లు చేయాలని ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారిని కృష్ణప్రియను ఆదేశించారు.

కలెక్టర్‌కు జాతీయ పతాకం అందజేసిన తపాల శాఖాధికారులు



నవతెలంగాణ-మహబూబాబాద్

తపాలా శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో పోస్టల్ పర్యవేక్షకులు సుధాకర్ జిల్లా కలెక్టర్ శశాంకని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ పతాకాన్ని అందజేశారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా 2.0 కార్య క్రమాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలన్న నినాదంతో తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను విక్రయిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోస్ట్‌మాస్టర్ కోట సుధాకర్, సహాయ పోస్ట్‌మాస్టర్ సైదానాయక్, పోస్టల్ అసిస్టెంట్ మీ గోపాలకృష్ణ, పోస్ట్ మాన్ ఎం.ఆంజనేయులు ఎంటిఎస్‌లు ఎస్.హరికష్ణ, ఎం. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జాతీయ జెండా అందజేత



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

పోస్టల్ శాఖ జనగామ సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకురాలు మూల రమాదేవి శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను కలిసి ఆయనకు జాతీయ జెండాను అందజేశారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమం చేపట్టినట్లు ఆమె ఈసందర్భంగా తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనే నినాదంతో తపాలా శాఖ జెండాలను రూ.25లకు విక్రయిస్తున్నట్లు, ఈక్రమంలో పోస్ట్‌ఆఫీస్‌లో జాతీయ జెండా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో పోస్టల్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌కుమార్, జనగామ ఉద్యోగులు భిక్షపతి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా : కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పేదల కష్టనష్టాలలో సీఎం కేసీఆర్ అండగా నిలుస్తూ వారికి పూర్తి భరోసాను కల్పిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన తూర్పాటి లలిత వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.13వేల ఆర్థికసాయం చెక్కును తన నివాసంలో లబ్ధిదారులకు అందించారు. సీఎం సహాయనిధి పథకంతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలు పొందేలా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారేపల్లి శ్యాం కుమార్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ ఎడ్ల ప్రశాంత్, ఉడుత మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా రేషన్ దందా

సివిల్ సప్లై వాహనాలే ప్రధాన రవాణా సాధనాలు

నవతెలంగాణ-నర్సింహులపేట

నడీ రోడ్డుపై యధేచ్చగా అక్రమ రేషన్ లోడింగ్.. కంచే చేను మేసిన చందాన జిల్లా అధికారుల తీరు. సివిల్ సప్లై సార్ల అండదండలతోనే దందాకు తెగబడుతున్న అక్రమార్కులు.. మరిపెడ టూ కాకినాడ పోర్ట్ వయా కురవి, నరసింహులపేట, దంతాలపల్లి డీలర్ల నుంచి మిల్లర్లకు రీసైక్లింగ్ చేసేలా మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాద్ సీరోలు, అయ్యగారిపల్లి, మరిపెడ కేంద్రాలుగా ఓ ముఠా ఏర్పడి నయా రేషన్ దందాకు తెరలేపిన వైనం.పేదోడి పొట్ట కూటి కోసం ప్రభుత్వం కేటాయించిన రేషన్ బియ్యం అక్రమార్కులకు వరంగా మారి కాసులు కురిపిస్తోంది. మరిపెడ మండలంలోని సివిల్ సప్లై గొదామే దందాకు కేంద్రంగా మారి పెద్దఎత్తున రేషన్ బియ్యాన్ని రాష్ట్రాలు దాటిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరిపెడ మండలం నుంచి కురవి మండల కేంద్రం గుండా కాకినాడ పోర్ట్‌కు లారీలతో రేషన్ బియ్యం పెద్దఎత్తున అక్రమ రవాణ అవుతుంది. రేషన్ షాప్‌లకు బియ్యం తరలించే క్రమంలో అవసరానికి మించి సివిల్ సప్లై గోదాం నుంచి అధికారుల సహకారంతో రేషన్ దుకాణాల్లో లేవి చేసి, కోటా ప్రకారం వేయగా మిగిలిన బియ్యం బస్తాలను ఎవరికి అనుమానం రాకుండా లారీల క్యాబిన్‌లలో కుక్కి ఆ తరువాత యధేచ్చగా బియ్యం బస్తాలను దందాకు వాడుకుంటున్నారు. జిల్లా అధికారులు పెద్ద మొత్తంలో నెల వారి రుచులు చూస్తూ రేషన్ దందాను చూడటం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ఆజ్యం పోసేవిధంగా నడి రోడ్డుపై లారీలను నిలిపి రేషన్ బియ్యాన్ని విచ్చల విడిగా దందాకు తరలిస్తున్నారు దందాసురులు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో రేషన్ డీలర్లే లబ్దిదారుల దగ్గర ఆరు రూపాయల చొప్పున డీలర్లు కొంటున్నారు. ఏ డీలర్ షాపులో చూసిన మినిమం రూ.10 నుండి 20 క్వింటాళ్ల వరకు లబ్దిదారులు కొనుగోలు చేసిన బియ్యం రేషన్ డీలర్ల ఇళ్లలో ఉంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి రేషన్ దందాపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జాతీయ జానపద కళా రత్న అవార్డు గ్రహీత గట్టగల్ల సంజీవ



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆల్ ఇండియా కల్చరల్ అండ్ ట్రైబల్ డాన్స్ ఫెస్టివల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియం న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన ఫెస్టివల్‌లో తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా లింగాలగణపురంకు చెందిన సంస్కృత సారథి, కవి గాయకులు గట్టగల్ల సంజీవకు జాతీయ జానపద కళా రత్న అవార్డు సినీ దర్శకుడు బెల్లంకొండ రమేష్, తార ఆర్ట్స్ అసోసియన్ చైర్మన్ సంకె రాజేష్, డాక్టర్ జేరిపోతుల పరశురామ్, సినీ నటులు రోజారమణి, జూపెల్లి మంజుల వాణిలు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గట్టగల్ల సంజీవ మాట్లాడుతూ నా యొక్క కళా నైపుణ్యతను గౌరవించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నా యొక్క జీవితం కళామతల్లికి అంకితం, నా పాట నా మాట ప్రజా జీవితం లో ఉండాలని నా జీవిత లక్ష్యమన్నారు. తన ఎదుగుదలకు కృషి చేసిన మా గ్రామ ప్రజలకు, కళా పోషకులు, నన్ను ప్రేమతో ప్రోత్సహించిన కవి లగుశెట్టి ప్రభాకర్, .జి. కృష్ణ, ఎస్‌కె. రాజు, ధర దేవేందర్, డా వెన్నెల శ్రీనాథ్, నాతో సాంస్కృతిక సారథిలో పనిచేసే నా తోటి కళాకారులు భద్దెల మల్లిక పిన్నింటి రత్నం, గద్దర్ సాంబయ్య, గడిపే బాలయ్య, జనగాం శంకర్, సోమన్న, తిగుళ్ల శ్రీనివాస్, తోటి కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. కృషిచేసిన ఆగ్రామ ప్రజలకు, తోటి కవి కళాకారులకు, ధన్యవాదాలు తెలిపారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-పాలకుర్తి

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే లక్ష్యాన్ని సాధించవచ్చని కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ చిట్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వీరన్న గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు కూస విజయ్ ఇటీవలే వెలువడిన ఎస్సై ఫలితాల్లో ప్రతిభను కనబరిచి ఎస్ఐగా ఎంపిక కావడంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సైగా ఎంపికైన కబడ్డీ క్రీడాకారుడు కూస విజయ్‌ని కబడ్డీ చీఫ్ ప్యాట్రాన్ గంట రవీందర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మారపాక రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కూటికంటి శ్రీనివాస్, కిషన్ లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించిన క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. విజయ్ సబ్ ఇన్స్‌పెక్టర్ గా ఎంపిక కావడం క్రీడా లోకానికే ఆదర్శనీయమన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి కబడ్డీ అసోసియేషన్ సభ్యులు కోడిశాల అశోక్, చిట్యాల యాది, మారం శ్రీనివాస్, చిలువేరు గణేష్, కార్మల్ శ్రీనివాస్, రాణాప్రతాప్, వెంకటేశ్వర్లు, అశోక్, కోరేల్లి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ తల్లి ఐలపాక ఎల్లమ్మ మరణించగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్ ఛార్జ్ సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులు తది తరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఇద్దరికి మాండ్

నవతెలంగాణ-నర్సింహులపేట దాడి ఘటనలో ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన సంఘటన మండలంలోని పడమటిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 9న మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన కొండ వెంకన్న, కొండ రవిలు గ్రామ బొడ్రాయి వద్ద జరిగిన విద్యుత్ ఘర్షణలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, రమేష్ తదితరులు ఉన్నారు.

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-ఐనవోలు
శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ ఆదాయం 2023 మే 31 నుండి 2023 ఆగస్టు 10 వరకు 72 రోజులకు రూ.19,50,518లు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి దయాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.4,62,515లు వివిధ టికెట్స్ ద్వారా, హుండీ ద్వారా రూ.14,88,003లు మొత్తం రూ.19,50,518 (టికెట్స్,హుండీ కలిపి) మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయనైనది. ఈలెక్కింపులో ఎండోమెంట్ సహాయ కమిషనర్, పర్యవేక్షకులు టి.సాయిబాబా, ఆర్ఐ ఎం.మల్లయ్య, హెచ్‌సీ ఎన్.రఘునరెడ్డి, శ్రీలక్ష్మీవేంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీస్



నవతెలంగాణ-కాజీపేట
తప్పిపోయి వచ్చిన బాలున్ని గుర్తించి తల్లిదండ్రులకు ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పగించిన సంఘటన కాజీపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎఫ్‌సీఐ గోదాం ట్రాఫిక్‌పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివ శంకర్ అక్కడే అనుమానితంగా తిరుగుతున్న బాలుడుని గమనించి విచారించగా బాలుడు ముల్కనూర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన పున్నం సాత్విక్ హైదరాబాదులో చదువుకుంటూ హాస్టల్ నుంచి పారిపోయి వచ్చాడని, ఆకలితో ఉన్న బాలుడికి టిఫిన్ ఆహారం, కళ్లకలకతో ఇబ్బంది పడుతుండగా కళ్లజోడు ఇప్పించి, బాలుడు వివరాలు సేకరించి తల్లిదండ్రులకు సమాచారం అందించి, పోలీస్ స్టేషన్లో బాలుడు పున్న సాత్విక్‌ను తల్లి రజితకు అప్పగించి పోలీస్ కానిస్టేబుల్ మానవత్వాన్ని చాటారు.

పురుగు మందుల విష ప్రభావంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కమలాపూర్
మండలంలోని వంగపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో కెవికె కేశవాపూర్ ఉత్పత్తి దారుల సంస్థ వారి ఆధ్వర్యంలో బిసిఐ ప్రాజెక్ట్ పియూ మేనేజర్ మహేందర్ మహిళలకి పురుగు మందుల విష ప్రభావం మీద అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసిఐ సిబ్బంది మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రదేశాల్లో వారికి సమాన హక్కులు ఉంటాయని, కనీస వేతనం మీద అవగాహన కల్పించారు. దానితోపాటు పురుగు మందుల పిచికారీసమయంలో ఆ ప్రదేశాల్లో గర్భిణి స్త్రీలు , బాలింతలు ఉండరాదని, ఉన్నట్లైతే పురుగు మందులలోని విష కారకల వలన కాన్సర్, చర్మ వ్యాధులల బారినపడతారని, పుట్టబోయే పిల్లలలో అంగవైకల్యం, నాడి సంబంధ రుగ్మతలు వస్తాయని తెలిపారు. పని ప్రదేశాల్లో 14 సంవత్సరాల లోపు పిల్లలు ఎలాంటి పనులు చేయరాదని, ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. బీసీఐ ప్రాజెక్ట్ మహిళ సాధికారత కోసం సఖి లాంటి స్వచ్ఛంద సంస్థలతో, బాలకార్మికుల సమస్యల గురెంచి చైల్డ్ హెల్ప్ లైన్ (1098) వారితో సమన్వయం చేస్తు పనిచేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, మొహన్, రాజేందర్,పి.అనిల్,రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

చర్చా గోష్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ
తెలంగాణ రాష్ట్రంలో వైశ్యుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతున్న నేపథ్యంలో వైశ్య కార్పోరేషన్, వైశ్య కమిషన్, తదితర అంశాల సాధన కోసం వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాశం సత్యనారాయణ ఆధ్వర్యంలో 12 తేదీ శనివారం రోజు హనంకొండ అవోపాభవన్లో జరిగే చర్చ గోష్టి కార్యక్రమాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైశ్య ఉపాధ్యాయులు, పత్రికా విలేకరులు, న్యాయవాదులు, ఇతర మేధావి వర్గం వారు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గుండా ప్రభాకర్ గుప్తా,వెలగందుల రాజులు శుక్రవారం కోరినారు. ఏం మేరకు సంయుక్తంగా ప్రకటన విడుదల చేసిన వారు ఆర్యవైశ్యుల సమస్యల సాధన కోసం కోసం జరిపే చర్చ గోష్టిలో పాల్గొని తగు సూచనలు సలహాలు చేయవలసిందిగా వారు కోరారు వారితోపాటు నాగమల్ల శ్యాం ప్రసాద్, లు ఉన్నారు.

తహసిల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు, నాయకులు

నవతెలంగాణ-శాయంపేట
శాయంపేట మండల తహశీల్దార్‌గా ఇటీవల పదవీబాధ్యతలు చేపట్టిన జి. సుభాషిణిని శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు, తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం హనుమ కొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మండల అధ్యక్షులు సామల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి అమ్మ అశోక్, జిల్లా కార్యదర్శి దానబోయిన అశోక్, బాబురావు, ప్రకాశం,అల్లావుద్దీన్, అమరేందర్‌రెడ్డి, అనూష, కృష్ణమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీమాతోనే కుటుంబానికి రక్షణ

పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్

నవతెలంగాణ-శాయంపేట
భారతీయ జీవిత బీమా సంస్థ ప్రవేశపెట్టిన పాలసీలతో, పాలసీదారుడు అకాల మరణం చెందినప్పుడు ఆ కుటుంబానికి ఎల్ఐసి అండగా ఉంటుందని, బీమాతోనే కుటుంబానికి రక్షణ ఉంటుందని పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ టి.యం. విశ్వనాథన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం డైరెక్ట్ ఏజెంట్లకు వత్తి శిక్షణపై అవగాహన సమావేశం అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్ర అధ్యక్షతన జరగగా, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీలు తీసుకోవాలని అన్నారు. ఎల్ఐసి విడుదల చేసిన కొత్త పాలసీలపై భూపాలపల్లి ఎస్ ఓ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. సింగల్ ప్రీమియం పాలసీలతో అధికలాభాలను పొందవచ్చని సూచించారు. బ్రాంచి పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు దేశిని రాజేశంగౌడ్, ఆకుల రవీందర్, కోమటి వీరస్వామి, బూర బాబు, శ్రీనివాస్, కుమారస్వామి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు



నవతెలంగాణ-మట్టెవాడ
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పోటీలను కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. డాన్స్, పాటలు, వ్యాసరచన, పోటీలలో పోటీపడ్డ విద్యార్థు ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజానాట్య మండలి రాష్ట్రనాయకులు మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా పోటీలో నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే పాటలు విప్లవ గేయాలు, స్వాతంత్ర్య సమరయోధులపై వ్యాసరచనల పోటీలు ఆకట్టుకున్నాయని అన్నారు పాటల పోటీలలో బహుమతి గెలుచుకున్న బానోతు జ్యోతి,హరిత, డ్యాన్స్ లో సంయుక్త, రిత్విక్, వ్యాసరచన పోటీలలో నిత్యసంతోషిని, హాసినిలకు బహుమతులు అందజేసి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య రాజేష్ ఖన్నా రవీందర్ కళా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హన్మకొండ
జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, హనుమకొండ పరిధిలో గల రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్ హనుమకొండలో 10 ఏళ్లలోపు తెలంగాణ రాష్ట్ర బాలబాలికలకు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాటరీ టెస్టుల ద్వారా ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, షటిల్ రన్, మెడిసిన్ బాల్, స్టాండింగ్ వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ అను 9 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అత్యధిక మార్కులు పొందిన వారికి ప్రవేశం కల్పించబడును. సీట్ల లభ్యత అనుగుణంగా ప్రవేశం తీసుకోబడును. పై అర్హత కలిగిన బాల బాలికలు 17, 18 తేదీల్లో ఉదయం 8 గంటలకు వయస్సు, స్టడీ సర్టిఫికేట్ ప్రస్తుత స్కూల్ నుండి, జనన ధృవపత్రం, ఆధార్‌కార్డ్ / రెసిడెన్షియల్ ప్రూఫ్, 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఈ సర్టిఫికెట్లన్నీ రెండు సెట్లతో హాజరుకావాలని ఒరిజినల్ ధవపత్రాలతో జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయం, జవహరలాల్ నెహ్రూ స్టేడియం, హనుమకొండలో హాజరుకావాలని జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు.మరిన్నివివరాలకు జిమ్నాస్టిక్ కోచ్ వి.నరేందర్ సెల్‌నెం.93920 15280, అథ్లెటిక్స్ కోచ్ శ్రీమన్నారాయణ సెల్ నెం. 9441086556, హ్యాండ్ బాల్ కోచ్ విష్ణువర్ధన్ సెల్ నెం.7386469301లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు హసన్‌పర్తిలో సీపీఐ మండల మహాసభ

నవతెలంగాణ-హసన్‌పర్తి
భారత కమ్యూనిస్టు పార్టీ హసన్‌పర్తి మండల నిర్మాణ మహాసభ శనివారం ఉదయం 11 గంటలకు హసన్‌పర్తి మండల కేంద్రంలో డాక్టర్ సోమశేఖర్ ఆసుపత్రి ఎదురు గల్లీలోని సెయింట్ మేరీ స్కూల్ వద్ద జరుగుతుందని బీకేఎంయూ జాతీయ సంభ్యుడు మోతె లింగారెడ్డి తెలిపారు. మండలంలోని ఎల్లాపూర్, అనంతసాగర్, మడిపల్లి, జయగిరి, సీతంపేట, వంగపాడు, పెగడపల్లి, ముచ్చర్ల గ్రామాల నుండి 100 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి, అతిథిగా కర్రె బిక్షపతి, భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి మోతిలింగారెడ్డి, బికేయంయు జాతీయ సమితి సభ్యులు తదితరులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయ రిపోర్టు, సంతాప తీర్మానం, నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తారని నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలి



ఖాళీగా ఉన్న రేషన్ షాపుల నియామక అంశాన్ని పరిశీలించాలి
అధికారుల పర్యవేక్షణతోనే లబ్దిదారులకు మేలు
జెడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-మట్టెవాడ(కలెక్టరేట్)
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలని జెడ్పీ చైర్మెన్ గండ్ర జ్యోతి అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ కాకతీయ, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, మార్కెటింగ్, కోపరేటివ్ సొసైటీ, గ్రామీణ అభివద్ధి శాఖ, ఫిషరీస్ తదితర శాఖల అభివద్ధి పైన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మండల స్థాయిలో మీటింగ్ లకు డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసిలు, ఎంపీపీలు లేవనెత్తిన సమస్య లపైన తీసుకున్న పరిష్కారం గురించి వచ్చే సర్వ సభ్య సమావేశంలో ముందు చర్చ జరగాలని జిల్లా పరిషత్ సిఈఓను కలెక్టర్ ఆదేశించారు. ఉద్యానవన శాఖలో స్టాఫ్ కొరత ఉన్నందున స్టాఫ్‌ను నియమించేలా ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. వివిధశాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా జిల్లాలో అమలయ్యేలా చూడాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించిన ఆమె జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్‌షాప్‌ల నియామక అంశాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో చెరువులలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమ వివరాలను ముందుగా ప్రజా ప్రతి నిధులకు అందించే ఏర్పాటు చేయిస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయిలో అధికారులు కషి చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల పైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు బీమా, రైతు బంధు పైన మాట్లాడుతూ ప్రతి రైతుకు రావలసిన రాయితీ నివారికి అందించేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్స, డిఆర్‌డిఏపిడి సంపత్‌రావు, ఇంఛార్జి జడ్పీ సీఈవో జడ్పీటీసీలు, ఎంపీపీలు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ డ్రాపౌట్స్‌కి ఓ వరం : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ అన్నారు. ఓపెన్‌స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దక్పధంతో మధ్యలో చదువు మానివేసిన వారందరు, వారి యొక్క విద్యార్హతలు పెంపోదించుకొనుటకు,సామాజికంగాఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తిపనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు, ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు గారు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు .ప్రవేశాలకు అపరాధ రుసుముతో ఆగస్టు 31 చివరి తేది అని దూర విద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ కోర్సు లను, డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బిన్ని లక్ష్మణ్, ఈ సి మెంబెర్ కందుల సజన్ కాంత్,స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భూక్య దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మట్టెవాడ
హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో అన్ని విభాగాల ప్రోగ్రాం అధికారులు క్షేత్రస్థాయి సందర్శనలలోబాగంగా జిల్లాలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలైన కడిపికొండ, అయినవోలు, వేలేరు, వంగర, పరకాల, కమలాపూర్, ఉప్పల్, పరకాల పిపి యూనిట్, వడ్డేపల్లి, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేయుచున్నటువంటి కాంబినేషన్ డ్రగ్స్ సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందా, సక్రమంగా మందులు వాడుతున్నారా అని వారి అభిప్రాయాలను హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు శుక్రవారం అడిగి తెలుసుకున్నారు. సుమారుగా 103 హైపర్ టెన్షన్ పేషంట్లను,57 డయాబెటిస్ పేషంట్ల డ్రగ్స్, ట్రీట్మెంట్ కార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు సక్రమంగా అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉన్నదని ఏదైనా సమస్య లు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు సరైన మందులు అందించాలని అధికారులకు సూచించారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ యాకుబ్ పాషా, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాశ్రీ, డిస్ట్రిక్ట్ సర్వే లెన్స్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, డిఐఓ డాక్టర్ గీతాలక్ష్మీ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ హిమబిందు, మాధవరెడ్డి, భగవాన్‌రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం వరద బాధితులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందించాలి



నవతెలంగాణ-సుబేదారి
శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం అందించాలని హనుమకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ను కలవడం జరిగిందని హన్మకొండ సీపీఎం నాయకులు వల్లపు లింగమూర్తి, వల్లెపు రాజు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ దాదాపుగా 1250 కుటుంబాలు గత మూడేళ్ల నుండి నివాసం ఉంటున్నారని, మొన్న వచ్చినటువంటి వరదల్లో ఇండ్లు, ఇంటి సామాగ్రి అన్ని కొట్టుకపోయిన పరిస్థితి ఉందన్నారు. ఒక్క ప్రభుత్వ అధికారి కూడా గోపాలపురంసెంటర్‌కు సందర్శించలేదు ప్రభుత్వం కూడా స్పందించట్లేదు పేద కూలి పనులు చేసుకుంటూ పొట్టపోసుకుంటున్న వాళ్లకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటున్నాం అనిచెబుతూ నేటి వరకు కూడా ఒక్క రూపాయి నిధులను కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది కావున కూలి నాలిసేసుకుని బతుకుతున్నటువంటి పేద ప్రజలను వెంటనే ఆదుకోవాలని పేదల లిస్టు ఆధార్ కార్డు రేషన్‌కార్డు ఉన్నటువంటి వాళ్ల లిస్టును జాయింట్ కలెక్టర్ కు అందించడం జరిగింది. సమగ్ర విచారణ చేసి ప్రభుత్వం నుండి వచ్చేటటువంటి వరద సహాయ నిధిని వెంటనే అందించాలన్నారు. అలాగే ఈ కాలువ నుండి ఇరువైపులా డ్రాప్ వాళ్లను నిర్మించాలి అప్పుడు గోపాలపురం, జవహర్ కాలనీ,ఎన్ జీ వోస్ కాలనీ, పరిమళ కాలనీ, సమ్మయ్య నగర్ ,ఇంజనీరింగ్ కాలనీ, రాంనగర్, రాజాజీ నగర్, నాయింనగర్, వరదముంపు నుండి ప్రజలను రక్షించడానికి అవకాశం ఉంటుంది సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని మండల కమిటీ నాయకులు అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వి. వీరన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాహాయం అందని ఎడల పేదలతో ఆందోళన చేస్తామని అన్నారు.

వరద బాధితులకు సేవ చేయడం మనందరి బాధ్యత

శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ గూడూరు రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి
అకాల వర్షాలతో సర్వం కోల్పోయిన వరద బాదితులకు సేవ చేయడం మానవులుగా మనందరి బాధ్యత అని శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మెన్ గూడూరు రవీందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులకు శ్రీనివాస సేవా ట్రస్ట్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఆపన్న హస్తం అందించారు. ఏటూరునాగారంసమీపంలోని గంటలకుంట, చింతల పాడు గ్రామంలోని 100 కుటుంబాలకు ట్రస్ట్‌వారు నిత్యావసర సరుకులు, బి య్యం, వంట పాత్రలు, నీళ్ల డ్రమ్ములు, బకెట్స్, దుప్పట్లు, చిన్నపిల్లలకు దుస్తుల రూపంలో ప్రతి కుటుంబాన్ని కలిసి వారి యొక్క పరిస్థితి తెలుసుకొని వారికి స హాయం అందజేశారు. వారి పరిస్థితి చూసి చలించి పోయి మా వంతుగా మరింత సహాయం చేస్తామని తోడుగా ఉంటామని వారికీ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గూడూరు ప్రేమలత, బండారి జ్యోతి, రావుల అనిత, చింతిరెడ్డి సంధ్యరాణి, పోరెడ్డి రాణి, పాకాల పద్మ, తాడురు రమేష్,సతీష్‌కుమార్, ఉమేందర్, గోపాలమిత్ర, నల్లా శ్రీనివాస్, గుండ్ల దేవేందర్, అజ్మత్‌ఖాన్, రియాజ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి
చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కొనసాగుతుందని హసన్‌పర్తి, చింతగట్టు ఏఈలు మంగమ్మ, ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్‌పరిధి కేసీ క్యాంపు, నారాయణనగర్, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ కళాశాల ఏరియా, హసన్‌పర్తి, రామారం, భీమారం, చింతగట్టు, కోమటిపల్లి ప్రాంతాలకుచెందిన వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి ఇబ్బందులు పడకుండా సహకరించాలని వారు కోరారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ప్రదీప్‌రావు



నవతెలంగాణ-కాశిబుగ్గ
దేశంకోసం అమరులు చేసిన త్యాగాలను స్మరించుకుం టూ దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్రనాయకుడు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆజాద్ కి అమత్ మహొత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ చౌరస్తాలో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు విద్యార్థులతో మ ట్టి దీపం మట్టితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కుసుమ సతీష్‌బాబు, రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, మల్లాడి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, కందిమల్ల మహేష్, భాగం హరిశంకర్, మురళీకృష్ణ,ఎరుకల రఘునారెడ్డి, శిల్ప, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీ డిగ్రీ పీజీ కళాశాలలో నూతన కోర్సులు

నవతెలంగాణ-హసన్‌పర్తి
భీమారం మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో నూతన కోర్సులు ప్రారంభమైనట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి హైదరాబాద్ వారు కాకతీయ విశ్వవిద్యాలయం అనుబందంగా ఉన్నటువంటి మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కోడ్-2509 ద్వారా అగ్రికల్చర్ బీఎస్సీ, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ బీబీఏ కోర్సులకు అనుమతినిచ్చినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ కోర్సులు పూర్తి సాంకేతికతతో, ఆధునిక విజ్ఞానమును ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన కోర్సులని ఈ కోర్సులు చదివి పూర్తి చేసిన వెంటనే విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేయుటకు కావాల్సిన ఏర్పాట్లను ప్రభుత్వం, విశ్వవిద్యాలయం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల భీమారంలో సంప్రదించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది.

బాధితులకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



నవతెలంగాణ-రాయపర్తి
రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్లెం యాదగిరి కాలుకుగాయమై అనారోగ్యానికి గురికాగా, కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు గుండ్లపల్లి అశోక్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించాగా శుక్రవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా అని వ్యాఖ్యానించారు. కార్యకర్తల సైతం ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని హితబోధ చేశారు. కార్యకర్తలకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన వరంగల్, హనుమకొండ, హైదరాబాద్ పట్టణాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. వారితోపాటు బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, రైతుబంధ మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, పొగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి తదితరులు ఉన్నారు.

గండ్ర హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు

ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతు న్నాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, హుస్సేన్ పల్లి గ్రామాలలో శుక్రవారం అభివద్ధి ఫలాలపై సర్వే కార్యక్రమాన్ని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గండ్ర దంపతులు అను నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించడం ముందంజలో ఉంటున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కూడా అధికార పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ లు అరికిళ్ళ ప్రసాద్, గుండెకారి రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబరెడ్డి, డిటి రెడ్డి, అశోక్, సదయ్య,బాబురావు,సమ్మయ్య,నరసయ్య, మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, వీరయ్య పాల్గొన్నారు.

నిఖితకు యువ రచయిత అవార్డు



నవతెలంగాణ-కాశిబుగ్గ
నగరంలోని దేశాయిపేటకు చెందిన డిగ్రీ విద్యార్థిని పాలడుగుల నికిత యువ రచయిత అవార్డు అందుకున్నారు. డాక్టర్ రంగనాథన్ 31వ జయంతి సందర్భంగా శుక్రవారం సీకేఎం కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్ చదువుతున్న పాలడుగుల నిఖితకు యువ రచయిత అవార్డు, అదేవిధంగా మేఘన, నికిత, మహేష్, దిలీప్ లకు ఉత్తమగ్రంథాలయ వినియోగదారుల అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారా కలిగే లాభాలను వివరించారు. రంగనాథన్ గ్రంథాలయ సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, గ్రంథ పాలకులు అనిల్ కుమార్ విశ్రాంత అధ్యాపకులు వెంకటేశ్వరరావు, జానకి రామయ్య, నరసింహ రెడ్డి, శ్రీరాములు, డాక్టర్ మోహన్ రావు, కెప్టెన్ డాక్టర్ సతీష్ కుమార్, కరుణాకర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతిపట్ల సంతాపం



నవతెలంగాణ-నెక్కొండ
నెక్కొండకు చెందిన రిటైర్డ్ హెచ్ఎం రాపాక నరసింహా రాములు అనారోగ్యంతో మృతి చెందగా ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, కుమారులు ప్రభాకర్, సుధాకర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షులు బక్కీ అశోక్, జిల్లా కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్ చౌహాన్ పరామర్శించి సంతాపం తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల సంతాపం

రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపాక నరసింహారాములు మతికి సొసైటీ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రం, కొణిజేటి బిక్షపతి, రావుల భాస్కర్‌రెడ్డి, పట్టణయూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, నరేందర్ యాదవ్ తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గట్టికమల్లయ్య,సోమశేఖర్,ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సంతాపం తెలిపారు.

తహశీల్దార్‌ను కలిసిన బీజేవైఎం నాయకులు

నవతెలంగాణ-కాజీపేట
మండల నూతన తహశీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ భావ్‌సింగ్ ను కార్యాలయంలో శుక్రవారం బీజెవైయం సోషల్ మీడియా కన్వీనర్, సర్వాయి పాపన్నగౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం హన్మకొండ జిల్లా అధ్యక్షులు పూజారి శ్రావణ్‌కుమార్, 45వ డివిజన్ బీజెవైయం అధ్యక్షుడు రణదేవ్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే అరూరిని కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-వర్ధన్నపేట
రేషన్ డీలర్ల కమిషన్ పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల రేషన్ డీలర్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ని హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ డీలర్ల కమీషన్‌ను క్వింటాకు రూ.70 రూపాయల నుంచి రూ.140 రూపాయలకి పెంచడం హర్షణీయమని తెలిపారు. అలాగే డీలర్లకు రూ.5 లక్షల బీమా, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ రేషన్ డీలర్లపక్షాన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల అభివద్ధికి కృషి చేసిన నాయకుడు రెడ్యానాయక్

సర్పంచ్ వేముల రజితరామ్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సింహులపేట



ఆలయాల అభివద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అని నర్సింహులపేట సర్పంచ్ వేముల రజిత రామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. నర్సిం హులపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివద్ధికి రూ.1 కోటి 20 లక్షలు మంజూరు చేసిన సంద ర్భంగా గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నర్సింహులపేట గ్రామ అభి వృద్ధికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధు లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సైని కలిసిన సర్పంచ్ సారంగపాణి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి. హరికృష్ణను శుక్రవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్య క్షుడు, పోగుల సారంగపాణి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో విశ్వనాధపురం సర్పంచ్ మల్లేష్. బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్. షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర



కేసీఆర్ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములుగౌడ్ అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా రాష్ట్రంలో వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. ఈనేపథ్యంలో శుక్రవారం మండలానికి చెందిన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నిరుద్యోగులకు రూ.3016 భృతి కల్పిస్తే సమస్యల నుంచి గట్టెక్కుతారని, అటు లాక్‌డౌన్ కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి సైతం ప్రయోజనం చేకూరుతుందన్నారు. బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు దాటినా కూడా నిరుద్యోగ భృతిపై కేసీఆర్ ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పోకడలతో విపక్షాలను అనగతొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్‌యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్యలు ఉన్నారు.

ఆర్టీసీ డిపో శ్రామిక్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆర్టీసీ డిపోలలో పనిచేస్తున్న అనేక విభాగాలకు సంబంధించిన శ్రామిక్ కార్మికులను పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరు డిపోలోని శ్రామిక్ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఐఎఫ్‌టీయూకు అనుబంధంగా ఉంటామని తీర్మానం చేసుకొన్నారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, శ్రామిక్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని అన్నారు. పనిభారం తగ్గించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ డిపోలలో పనిచేస్తున్న కార్మికులను కూడా పర్మినెంట్ చేయాలన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కు చట్టాలను అమలు చేయాలని కోరారు. అనంతరం 21 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొత్తపల్లి రవి, యూనియన్ డిపో అధ్యక్షుడిగా భోగ రమేష్, ఉపాధ్యక్షులు దంతాలపల్లి సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు మంగీలాల్, సహాయ కార్యదర్శి నర్మెట్ట రాజు, కోశాధికారి ఏసబోయిన శ్రీనుతో పాటు కార్యవర్గ సభ్యులుగా జాటోతు యుగేందర్, మోసిన్, సందీప్, భాస్కర్ సైదమ్మ జ్యోతి, యాకయ్య, క్రాంతి, గణేష్, ప్రశాంత్, రవి, అరుణ్, రాజు ,ప్రశాంత్, శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పాడియ బీకు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఇర్సులాపురం గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం 5 సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతుబంధు సమితి మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి మండలానికి ఐదు కోట్ల రూపాయల సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా తొలి విడతలో ఇర్సులాపురం గ్రామ పంచాయతీకి 25 లక్షల రూపాయల సిసి రోడ్లకు శాంక్షన్ ఆర్డర్ ఇచ్చారని అన్నారు. అదే విధంగా రెండో విడతలో డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి ఇంకొక 15 లక్షల రూపాయల సీసీ రోడ్లను కూడా ఇవ్వడం జరిగిందని మొత్తం 40 లక్షల రూపాయల రోడ్లను ఇర్సులాపురం గ్రామ పంచాయతీకి ఇచ్చినందుకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మరియు సీఎం కేసీఆర్ లకు ఇర్సులాపురం గ్రామ పంచాయతీ ప్రజలు, మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో అల్లి నరేందర్ రెడ్డి మృతి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగల వేణి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అల్లి నరేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు బుధవారం రాత్రి మహబూబాబాద్ నుండి తీగలవేణికి వస్తున్న క్రమంలో మండలంలోని లక్ష్మీపురం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం పై నుండి కింద పడిపోవడంతో తీవ్రగాయాలైన అతనిని చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. నరేందర్‌రెడ్డి మృతితో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వమృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

పంట క్షేత్రాల పరిశీలన

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని భూపతిపేట గ్రామంలో పత్తి పంట క్షేత్రాలను మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ క్రాప్ బుకింగ్ (పంట నమోదు) వెరిఫికేషన్ లో భాగంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్తి పంటలో ప్రస్తుతం పేనుబంక మరియు పచ్చ దోమ సమస్యలు ఉన్నాయని గమనించామని దీనికోసం రైతులు పలు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లే రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి భూపతి పేట క్లస్టర్ అలేఖ్య తో పాటు రైతులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన సాకార సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా టిఎస్ సిపి ఎస్ఈయు గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో కార్యక్ర మాలను చేపడుతుంది. దీనిలో భాగంగా ఈనెల 12న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వ హించే సభను జయప్రదం చేయాలని సంఘ జిల్లా ఉపా ధ్యక్షులు బి హరినాయక్ ఒక ప్రకటనలో కోరారు ఫ్యామిలీ పెన్షన్ గ్రాడ్యుటీ సాధించుకోవడం జరిగిందని ఫ్యామిలీ పెన్షన్ గ్రాట్యుటీ ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. పాత పెన్షన్ సాధనే ఏకైక డిమాండ్ తో వెళ్తున్న టిఎస్ సి.పి.ఎస్ ఈ.యు గత నెలలో 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా నుండి నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర 33 జిల్లాల గుండా సాగుతూ యాదాద్రి జిల్లాలో ముగిసిందన్నారు. ఈ రథయాత్రలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం అయిందన్నారు. పెన్షన్ సాధన లక్ష్యంగా సాగుతున్న ఈసభ సభను సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి విజయవంతం చేసి పాత పెన్షన్ సాధించుకోవాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులు పాత పెన్షన్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులు అందరూ కూడా ఈసభకి అధిక సంఖ్యలో వచ్చి విజయ వంతం చేయాలని పాత పెన్షన్ సాధనకు కృషి చేయాలన్నారు.

అర్హులను మాత్రమే ఎంపిక చేయాలి

గృహలక్ష్మి కొరకు సమగ్ర పరిశీలన చేపట్టాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందేలా అధికారులు పరిశీలన చేప ట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో గృహలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులను గుర్తించే విధి విధా నాలపై పరిశీలనాధికారులకు సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహలక్ష్మి పథకం క్రింద 52 వేల 241 దరఖాస్తులు చేసుకున్నట్లు తెలియజేసారు. ఈనెల 11వ తేదీ నుండి 20వ తేదీలోగా మండల స్థాయి అధికారితో పాటు జూనియర్ స్థాయి అధికారి బృందంగా ఏర్పాటు కావాలని క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దరఖాస్తు పెట్టిన లబ్ధిదారులు ఓటరు గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామంలో నివాసిగా గుర్తింపు కలిగి, సొంత ఇంటి స్థలం కలిగి ఉండాలన్నారు. గృహలక్ష్మి క్రింద స్వీకరించిన దర ఖాస్తులు నివేదిక, హార్డ్ కాపీతో సహా సాఫ్ట్ కాపీ అందజేయాలన్నారు. మహ బూబాబాద్ నియోజకవర్గానికి 3వేలు, డోర్నకల్ నియోజక వర్గానికి 3వేలు కేటా యించడం జరిగిందని, పాలకుర్తి, ములుగు, ఇల్లందు నియోజక వర్గాలకు కలిపి 2670 కేటాయించగా మొత్తం జిల్లాలో 8,670 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి జాగాలో ఇల్లు నిర్మించుకునే వాళ్లకి రూ.మూడు లక్షలు ఆర్థిక సాయంగా ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందన్నారు. గృహలక్ష్మి కింద ఇల్లు నిర్మించుకునే వాళ్లకు సొంత ఇల్లు ఉండకూడదని తప్పనిసరిగా స్థానికుడై ఉండాలన్నారు 18 సంవత్సరములు పైబడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈఅవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి డిఆర్‌డిఎ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు ఎంపీడీవోలు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు: కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లాలో ఘనంగా చేయాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రతి శాఖకు సంబంధించిన ప్రగతి నివేదిక, ప్రసం గం కాపీని సిద్ధం చేయాలని, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, రెవెన్యూ శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ అభివద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, మున్సిపల్, రెండు పడక గదుల శాఖ, చేనేత శాఖ, టూరిజం, దేవాదాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ తదితర 25 విభాగాలకు చెందిన స్టాల్స్, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల సౌకర్యార్థం గ్రౌండ్‌లో కుర్చీలు, టెంట్లు, తాగునీరు తదితర వసతులు కల్పి ంచాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, సభా ప్రాంగణంలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విభాగానికి చెందిన అధికారులు వారికి కేటాయించిన పనులను తనిఖీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘన ంగా వేడుకలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 1లక్ష 65 వేల జాతీయ జెండాలను అన్ని గ్రామపంచాయతీలకు ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించారు. జాతీయ జెండాకు ఎలాంటి ఇబ్బందులు, అవమానాలు రాకుండా ప్రజ లకు చైతన్యం కల్పించి జెండాలను ఎగురవేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవోలు, రామ్మూర్తి, మురళీకష్ణ, డిఆర్డిఓ రామ్‌రెడ్డి, జెడ్పి సీఈవో వసంత, ముఖ్య ప్రణాళికాధికారి ఇస్మాయిల్, డిఏఓ వినోద్ కుమార్, అధి కారి రవీందర్, పంచాయతీరాజ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లో పారదర్శకంగా తనిఖీ చేపట్టాలి

మండలంలో కొనసాగుతున్న ఉపాధి తనిఖీ

నవతెలంగాణ-పెద్దవంగర



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ గోవిందరావులు అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాత భవనంలో ఉపాధిహామీ పథకం రెండో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి వారు హాజరై మాట్లా డారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తనిఖీల్లో మండలంలో 2020 నవంబరు ఒకటో తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో జరిగిన పనులపై వారం రోజుల పాటు సామాజిక తనిఖీ బృందం చేసిన డీఆర్‌పీలను డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ తిరిగి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 'ఉపాధి' లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉపాధి హామీ పనులను నాణ్యతగా, పారద ర్శకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పని దినాలను పెంచాలని, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలోనే ఉపాధి కూలీలకు లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్‌లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ, జెడ్పీటీసీలు తెలిపారు. సామాజిక తనిఖీలు మండలంలోని చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్లు, బీసీతండా, ఎల్బీతండా, ఉప్పెరగూడెం, పడమటితండా, పోచంపల్లి, గంట్లకుంట, కాన్వాయిగూడెం, వడ్డెకొత్తపల్లి, పోచారం, రెడ్డికుంటతండాల్లో పూర్తయిందని మిగిలిన గ్రామాల్లో తనిఖీలు పూర్తి చేసి, అన్ని వివరాలను వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రీవెన్స్ అధికారి ఆదాము, జిల్లా విజిలెన్స్ సహాయక అధికారి యాకూబ్, స్టేట్ రిసోర్స్ పర్సన్ నర్సయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

సాధికారత మండల సమైక్య 14వ వార్షికోత్సవ సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యున్న శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాల దినాదిన అభివద్ధి చెందుతూ గతంలో ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు ఆర్థికంగా బలోపేతం చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .మహిళల కోసం రైతుబిడ్డగా ఉన్న కెసిఆర్ ప్రతి ఒక్క పథకాన్ని మహిళలకు అనుసంధానం చేస్తూ మహిళలందరూ అగ్ర భావన నిలవడం కోసమే కేసిఆర్ తమ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాధికారత మండల సమైక్య నూతన కమిటీని డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సమావేశానికి హాజరైనారు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సీనియర్ సిఆర్పిని ఆధ్వర్యంలో సాధికారత మండల కమిటీని ఎకగ్రీవం ఎంపిక చేశారు. సాధికారత మండల సమైక్య అధ్యక్షురాలుగా మంద మౌనిక, కేసముద్రం స్టేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎండి హసీనా, అర్పణ పల్లి కోశాధికారిగా వల్ల ఉమా ఇనుగుర్తి, ఉపాధ్యక్షురాలుగా దొంగరి శోభ, గాంధీనగర్, ఎస్కే షహీనాబేగం పెనుగొండ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి కేసముద్రం ఎంపీపీ ఓలం చంద్రమోహన్ జడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, ఎంపీడీవో రవీంద్రావు, తహసిల్దార్ నరేష్, ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ రాజీవ్, సి.సి లు శ్రీనివాస్, పరశు రాం, వెంకటరమణ, వెంకటనారాయణ, నిర్మల, నరేష్, సుజాత వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల హక్కుల సాధనకు కృషి చేయాలి

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శైలజ

నవతెలంగాణ-తొర్రూరు



ఎరుకల సామాజిక వర్గ హక్కుల సాధనకై కృషి చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఎరుకల సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో ఆయా మండలాల నూతన కమిటీలను ఎన్ను కున్నారు.తొర్రూరు మండల అధ్యక్షులుగా తిరుపతి యేసు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కూతాటి జ్యోతి, పెద్ద వంగర అధ్యక్షులుగా పులిసరి జంపయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలుగా మాదగాని అనూష, దంతాలపల్లి అధ్యక్షులుగా మానుపాటి సారంగం, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంగిడి శోభ లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ఎరుకల సామాజిక వర్గ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. పందుల పెంపకం, బుట్టల అల్లకంతో కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఎరుకల సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు. ఎరుకల సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్సీగా బుర్ర సత్యానారాయణ తెలంగాణ ప్రభుత్వం నియమించడం జాతికి గర్వకారణమన్నారు. ఆయా మండలాల నూతన కమిటీ ప్రతినిధులు ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి గోసంపద దోహదం



నవతెలంగాణ-పెద్దవంగర

పంటల దిగుబడితో పాటుగా, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు గోసంపద ఎంతో దోహదపడుతుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో గంట్లకుంట గ్రామానికి చెందిన రైతులకు ఉచితంగా లేగదూడలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోసంపద రోజురోజుకూ తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక రసాయన ఎరువుల వాడకంతో భూమిలో సారం, పంటల దిగుబడి తగ్గుతుందని పేర్కొన్నారు. గోవు మూత్రం, పేడ ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి పంటలకు ఉపయోగిస్తే నాణ్యమైన దిగుబడి వస్తుందని చెప్పారు. ఈ మేరకు గోశాల ద్వారా రైతులకు ఉచితంగా పశువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గోమయంతో తయారు చేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజల అనేక పండ్ల మొక్కలు వాతావరణం కాలుష్యాన్ని కాపాడేందుకు దోహదపడుతుందన్నారు. వచ్చే రాఖీ పండుగను దృష్టిలో పెట్టుకుని మహిళలందరూ గోమయంతో తయారుచేసిన రాఖీలను వినియోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో గోశాల ప్రతినిధి కిరణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా విక్రమ్‌గౌడ్ జన్మదిన వేడుకలు

అనాథ పిల్లలకు భోజనం ఏర్పాటు



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విక్రమ్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ కేర్ అనాథ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు పండ్లు లంచ్ ఏర్పాటు చేసి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. బీసీ నాయకులు ఇంకెవరైనా అనాథ పిల్లలకు వారి వంతు సహకారాన్ని అందించి అనాథ ఆశ్రమానికి మంచి పేరు సంపాదించి పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మురళి మహేందర్ ఉప్పలయ్య సోమయ్య రాము, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ పెద్దవంగర



అనారోగ్య సమస్య భరించలేక ఓవ్యక్తి ఇంట్లో ఉరే వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్నవ ంగర గ్రామానికి చెందిన బొమ్మెర ఉపేందర్ (38) దినసరి కూలీగా పనులు చేసుకుంటూ జీవనం సాగి స్తున్నారు. గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నొప్పి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలి ంచారు. మృతుడికి భార్య లలిత, ఇద్దరు ఆడపిల్లలు స్పందన, వైష్ణవి, కొడుకు శివలు ఉన్నారు. ఉపేందర్ తల్లి లక్ష్మీ నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంపత్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలం లోని సిరిపురం గ్రామంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇంచార్జి(కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి)సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు గ్రామం లో యూత్ కాంగ్రెస్ డోర్ టూ డోర్ క్యాంపెనింగ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ప్రజలకు ఏవిధంగా మేలు జరుగుతుందో. ప్రజలకు వివరించారు ఈకార్యక్రమంలో గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు నిమ్మల కర్ణాకర్. సీనియర్ నాయకులు పప్పుల రాజు. సందేనా నర్సింహ. మాజీ యూత్ అధ్యక్షులు బూడిద సాయి. యూత్ నాయకులు. ఎలా బాలస్వామి. చిటకోర్ సుభాష్. వంగపల్లి నాగరాజ్. బర్ల సంపత్. నిమ్మల శ్రీకాంత్. చిటకోర్ రమేష్. సందేనా చింటూ చెన్నూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

సహజసిద్ధంమైన రాఖీలనే వాడుదాం



వతెలంగాణ-దేవరుప్పుల

రానున్న రాఖీ పండుగకు రంగురంగుల అధిక కెమికల్ గల రాఖీలను వాడకుండా సహజసిద్ధమైన గోమయంతో చేసిన రాఖీలను వాడుదామని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని మాధపురం గ్రామంలో శుక్రవారం ఆయన పదిమంది రైతులకు లేగదూడలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో హరితహారం కార్యక్రమం చేపట్టి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం స్రవంతి , వార్డు మెంబర్ భాస్కర్, గోశాల నిర్వాహకులు భూక్య లక్కు, లకావత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే సీజ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వాహనానికి సంబంధించి సరైన పత్రాలు లేకపోతే సీజ్ చేస్తామని స్టేషన్ ఘన్ పూర్ ఏసీపీ ఎస్.శ్రీనివాస రావు హెచ్చరించారు. డివిజన్ కేంద్రంలో రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం సీఐ రాఘవేందర్, సిబ్బందితో వాహనాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, లైసెన్స్, వాహన పత్రాలు లేని ఐదు వాహనాలకు రూ.లక్ష జరిమానా విధించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ వాహన యజమానులు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ మొదలగు పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలన్నారు. పత్రాలు లేకుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానా లేదా వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, హరిక్రిష్ణ, ఏఎస్సై రాజమౌళి, కానిస్టేబుళ్లు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకుకాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ టి ఎస్ సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అసోసియేట్ అధ్యక్షులు రవిచంద్ర సోనబోయిన పిలుపునిచ్చారు మండలంలోని అన్ని పాఠశాలలను, కార్యాలయాలను సందర్శించి ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఎస్సిపియుఎస్ఈయు జిల్లా బాధ్యులు తోగరు కమలాకర్ రెడ్డి, మండల బాధ్యులు సలేంద్ర ప్రవీణ్, గాదం స్వామినాథన్, పోషాల చంద్రమౌళి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయొద్దు

నవతెలంగాణ- తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్థాయి చదువులు పూర్తిచేసుకుని ప్రభుత్వ కొలువుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను ఇబ్బంది పెట్టొద్దని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. శుక్రవారం తొర్రూరులోని ప్రజాపంథ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ నిరుద్యోగ యువతీ, యువకులను వరుస పరీక్షలతో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నిరుద్యోగ సమ స్యను గాలికి వదిలిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకే నెలలో అనేక అర్హత పరీక్షలు నిర్వహించటం వల్ల ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస సౌకర్యాలు మెరుగు కోసం కృషి చేయాలని దానిపై తమ సంఘం సర్వే, ఆందోళన కార్య క్రమం లాంటి పోరాట రూపాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కందాల రంగయ్య, జిల్లా నాయకులు ఏరు గొండ ప్రవీణ్, బంగారి శ్రీనివాస్, ధరావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

శనివారం 12 ఆగస్టు 2023 | 7

పంట నష్టం, అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ - ములుగు



అధిక వర్షాలతో పంట నష్టం జరిగిందని, గతంలో చేసిన అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా లోని ములుగు మండలం దేవగిరి పట్నంలో శుక్రవారం జరిగింది. ములుగు ఎస్సై వెంకటేశ్వర్, గ్రామస్తుల కథను ప్రకారం వివరాల ప్రకారం... దేవగిరి పట్నం గ్రామానికి చెందిన రైతు ఎర్రం రామకష్టారెడ్డి (43) ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తన సొంత భూమిలో వేసిన పత్తి పంట కవులు భూమిలో వేసిన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నది. దీనికితోడు గతంలో చేసిన అప్పులు తీర్చలేకపోయానని మనోవేదనకు గురై శుక్రవారం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఏర్రం నర్సిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

రైతు బీమా వర్తింప చేస్తాం : జిల్లా వ్యవసాయ అధికారి కేపీ గౌస్ హైదర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిందని, గతంలో ఉన్న అప్పులను తీర్చలేక పోతున్నానని జిల్లాలోని ములుగు మండలం దేవగిరి పట్నం గ్రామానికి చెందిన రైతు ఎర్రం రామకష్టారెడ్డి పురుగుల మందు సేవించి పంటసేను దగ్గర మతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి కేపే గౌస్ హైదర్ మండల వ్యవసాయ అధికారి ఎం సంతోష్ ను మతి చెందిన రైతు పంటను పరిశీలించాలని, రైతుకు రైతు బీమా ఉందా లేదా అని ఆదేశించడంతో వ్యవసాయ అధికారులు సంతోష్, హరిదాస్, విస్తరణాధికారి జ్యోతి లు దేవగిరి పట్నం వెళ్లి రైతు పంటను పరిశీలించారు. దేవగిరిపట్నం గ్రామంలో ఎర్రం రామకష్టారెడ్డి సర్వేనెంబర్ 480/బి తన సొంత భూమిలో ప్రత్తి పంట 2.30 ఎకరాలు సాగు చేస్తున్నాడని,అలాగే కౌలుకు రెండు ఎకరాలు తీసుకొని సాగు చేస్తున్నాడని ఏఈఓ సంతోష్ తెలిపారు. ప్రస్తుతం పంట శాఖీయ దశలో ఉందనీ తెలిపారు. రైతుకు రైతు బీమా పథకంలో సదరు పట్టాదారుడుగా అర్హుడై ఉన్నాడని,మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించిన వారం రోజుల లోపు సంబంధిత నామిని అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ తెలిపారు.

'అమృత మహోత్సవాలు'

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల వ్యాప్తంగా మేరా మట్టి మేర దేశ్ అమత మహోత్సవాలను అన్ని గ్రామపంచాయతీలలో విస్తతంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీఓ సాజిదా బేగం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మేరా దేశ్ కార్యక్రమంలో ఎంపీఓ సాజిదా బేగం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విస్తత ప్రాచుర్యాన్ని పొందిదనీ అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ ఆర్మీ జవాన్లను సన్మానిస్తూ గ్రామ పంచాయతీ పరిధిలో 75 మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పంచాయ తీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతి గ్రామపంచాయతీ లోను విస్తత ప్రాచుర్యాన్ని కలిగి ఉందని అన్నారు. మొక్కలు నాటేందుకు విద్యార్థులు మహిళలు పౌరులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 15 వరకు మండల పరిషత్ కార్యాలయం పరిధిలో ఉన్న అన్ని పంచాయతీలలో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా లక్ష్మి, కార్యదర్శి శంకర్ తో పాటు అంగన్వాడి ఉపాధ్యాయులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

'సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి'

నవతెలంగాణ- ములుగు



నోటిఫికేషన్ తో సంబంధం లేకుండా సెకండ్ ఏఎన్ఎం ల అందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆయన సెకండ్ ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రెండవ ఏఎన్ఎంలు మానవహారం నిర్వ హించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్ర లు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా హెల్త్ డిపార్ట్మెంట్లో 14 రకాల పనులతో గ్రామాలలో సేవలందిస్తూ 50 సంవత్స రాలు దాటడానికి సిద్ధంగా ఉన్న మమ్మల్ని మొన్న జరిగిన ఏఎన్ఎం ఎగ్జామ్స్ తో సంబంధం లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం, ముఖ్య మంత్రి స్పందించి మా సర్వీసు దష్టితో ఉద్యోగ భద్రత కల్పిస్తూ అమ్మలందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండి నరసయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్, సెకండ్ ఏఎన్ఎం సూర్యకాంతం, స్వప్న, సుజాత, సరోజినీ, ఈశ్వరి, వెంకటమ్మ, సంపూర్ణ, చంద్రకళ,, సునీత, సోమలక్ష్మి, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, సమ్మక్క, కవిత, గంగ, సుగుణావతి, పావని, సమ్మక్క, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్, సిబ్బంది వేధింపులు తాళలేక...

పాఠశాల నుంచి బయటకు వచ్చి రోడ్డుపై విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులు శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో పాఠశాల నుంచి బయటకు వచ్చి రహదారిపై ధర్నా నిర్వహించి ఆందోళన చేశారు. తమ ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయ సిబ్బంది వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రిన్సిపాల్, సిబ్బంది నీ సస్పెండ్ చేసే వరకు ధర్నా విరమించలేదని పై అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇస్తేనే ఈ పాఠశాలలో చదువుకుంటూ మని ముక్తకంఠంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.సమస్యలపై మాట్లాడితే టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తానని బెదిరింపులు గురిచేస్తుందని విద్యార్థులు పేర్కొన్నారు. ఆహార విషయంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేరువేరు వంటలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాంసాహారం పెట్టే రోజులలో ఉపాధ్యాయులు సిబ్బంది స్పెషల్ గా చేసుకొని తమకు చూపుతో సరిపెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి ఉపాధ్యాయులతో ప్రభుత్వ లక్ష్యం నెరవేయడం లేదని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులను వదిలి ప్రభుత్వ పాఠశాలలో చేరితే ఉపాధ్యాయ వేధింపులతో సతమతమవుతున్నామని తెలిపారు. కాగా గడప గడపకు పాదయాత్రకు వెళ్తున్న చల్ల నారాయణరెడ్డి సదరు విద్యార్థులకు కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని ఉన్నత అధికారులతో మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.విద్యార్థులతో అసభ్యంగా కరంగా మాట్లాడుతున్న అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, బొడ్డు సాగర్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలునిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీ చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో సమీక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు వివిధ శాఖల ద్వారా పంపిణీ చేసే ఆస్తుల వివరాలు, ఏర్పాటు చేసే స్టాల్స్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. దశాబ్ది ఉత్సవాలు మరియు వరదలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు సమర్పించాలని పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు అంబేద్కర్ స్టేడియంలో పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వేడుకల సందర్భంగా అంబులెన్సులు అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు.జిల్లా ఎస్పీ కరుణాకర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల్లో వేగం పెంచి అక్టోబర్ చివరి నాటికి పనులు పూర్తి చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల పురోగతి పై అధికారులతో కలెక్టర్ ప్రగతి భవన్లో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో మొదటి దశలో 149 పాఠశాలలో పనులు చేపట్టామని, ఇప్పటివరకు 47 పాఠశాలలు మాత్రమే పూర్తిస్థాయిలో పనులు జరిగాయని మిగిలిన పాఠశాలల పనుల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మండలాల వారీగా పాఠశాలల పనుల పురోగతి వివరాలను అధికారుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఏర్పడితే తన దష్టికి తీసుకురావాలని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ చూపి స్థానిక ప్రజాప్రతినిధులు విద్యా కమిటీల ద్వారా పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి నిధులకు ఎలాంటి కోరత లేకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు.

ఆగస్టు 15 లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలి

డీడీ ప్లానింగ్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ఆగస్టు 15 లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రగతి భవన్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన 11వ వ్యవసాయ భూమి గణన శిక్షణ తరగతి కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశంలో మొదటిసారి 1970-71 ప్రాంతంలో కమతాల గణన చేసామని, చివరి సారిగా 2015-16 సంవత్సరంలో జరిగిందని, ప్రస్తుతం 2021-22 సంవత్సరానికి ప్రామాణికంగా తీసుకుంటూ కమతాల గణన చేపట్టామని తెలిపారు.గతంలో కమతాల గణన మాన్యువల్గా చేసేవారని, నేడు భారత ప్రభుత్వం రూపొందించిన యాప్ ఎన్యూమరేటర్స్ agcensus.gov.inలో డాటా సేకరించాలని తెలిపారు. రైతుల వారీగా కమతాల వివరాలు సేకరించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. గణాంకులుగా ఏఈఓ లను మొదటిసారి నియమించామని అన్నారు. పకడ్బందీగా సమాచారం సేకరించి రోజువారి పర్యవేక్షణ అధికారులకు పంపించాలని తెలిపారు. మొదటి దశలో కమతాల వారీగా విస్తీర్ణం, సామాజిక వర్గం, సాగుదారుల లింగ బేధం వివరాలు సేకరించాలని, రెండవ దశలో 20 శాతం పంటల వివరాలు, నీటిపారుదల వివరాలు సేకరించడం జరుగుతుందని, మూడవ దశలో 7 శాతం ఎరువులు క్రిమి సంహారక మందుల వాడకం, పశు సంపద, వ్యవసాయ పరికరాల సమాచారం సేకరించాలన్నారు. జిల్లాలో మొదటి దశ కమతాల గణన కోసం 45మంది వ్యవసాయ విస్తరణ అధికారులను ఎన్యూమరేటర్స్గా నియమిస్తున్నామని, వీరినీ సూపర్వైజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. మొదటి దశ గణన ఆగస్టు 15 లోగా పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు.ప్రభుత్వం వివిధ అభివద్ధి ప్రణాళికలను, సామాజిక ఆర్థిక విధానాలను తయారు చేయుటకు వ్యవసాయ గణన కమతాల లెక్కింపు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఓ సామ్యూల్ , జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సంజీవరావు, డి.వి.హెచ్. ఓ . రంగారావు , డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారులు కవిత, అలివేని, అధికారులు, పాల్గొన్నారు.



వరద బాధితులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం మొరంచపల్లి వరద బాధితులకు నష్టపరిహారం అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆరోపించారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా లో ఇటీవల భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన మోరంచపల్లి గ్రామాన్ని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.విశారదన్ మహరాజ్ సందర్శించడం జరిగిందన్నారు. పూర్తిగా ధ్వంసమైన మోరంచపల్లీ గ్రామాన్ని మరియు వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని పరామర్శిస్తూ తక్షణ సహాయ చర్య కింద ఒక 1లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కాగా మరుసటి రోజు జిల్లా కలెక్టర్ ప్రతి కుటుంబానికి 10 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. అయితే 3 వ తేదీన ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రచార కమిటీ పక్షాన మోరంచపల్లి జాతీయ రహదారిని నిర్బంధం చేస్తూ 10 వేల రూపాయలు కుటుంబ ప్రాథమిక అవసరాల నిమిత్తం సరిపోవు కావున ఈ ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులను దష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా ఒక 1 లక్ష రూపాయలు బాధిత ప్రతి కుటుంబానికి అందజేయాలని నిరసన తెలియజేయడం జరిగింద న్నారు.అప్పుడు భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని మా పరిధిలో ఉన్న మేరకు చెక్కులను అందజేయడం జరిగిందనీ,,మీ డిమాండ్ నీ.ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరలో ప్రజల సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీని నెరవేర్చనందున ఈ నెల 9న జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించడం జరిగిందన్నారు. 9,10 రోజులలో చేసిన దీక్షలను చేయకూడదనీ,,,,చేసిన పక్షాన తగు చర్యలకు కారకులు అవుతారని జిల్లా పోలీసులు హెచ్చరించడం జరిగిందన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 90శాతం బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలు ప్రకతి వైపరీత్యాల దష్ట్యా ఇంత ఘోరమైన పరిస్థితిలో ఉన్నా కూడా ఈ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని దీనికి కారణమైన జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా బాధ్యత వహిస్తూ తక్షణమే ఒక 1 లక్ష రూపాయల చెక్కును బాధిత ప్రతి కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి సొంత పూజితొపై వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ సుమన్, భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ పార్టీ ప్రచారకులు కొత్తూరి రవీందర్, మంద రమేష్, కండె రవి, దొమ్మటి రవీందర్, మంగళపల్లి రాజకుమార్, పుల్ల అశోక్, చిట్యాల శ్రీనివాస్, మోర ప్రవీణ్,జన్నె లక్ష్మణ్, కోగిల జితేందర్ చెన్నూరి నరసింహ, బొజ్జపెల్లి మహర్షి శ్యామ్, సతీష్, రాజు పూలమాల, దినేష్, రాకేష్, రాజు అశోక్ మహేష్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంగంపల్లిలో ఫ్రైడే డ్రైడే

నవతెలంగాణ-మంగపేట



మండలం లోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సంగంపల్లి, రామచంద్రునిపేట గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూచనలు చేసినట్లు వైద్యాధికారి కారం నిఖిల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కాచి వడబోసిన త్రాగు నీరు మాత్రమే తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సీతారావమ్మ ఆశ నాగమణి పాల్గొన్నారు.



నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

నిరుద్యోగులకు నిరుద్యోగ భతి చెల్లించాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్తసురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ లక్షలాది మంది పోరాడి, వందలాది మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న స్వరాష్ట్రంలో 10 ఏళ్ళు అవుతున్నా, ఉద్యోగ నియామకాలు లేక, నిరుద్యోగ భతిపై ఎటువంటి నిధులు, ప్రకటన చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ వైఖరి, నిరుద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర వివక్షా విధానాలను భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఎన్నికల్లో యువతకు ప్రతినెలా చెల్లిస్తామని హామీ ఇచ్చిన నిరుద్యోగ భతి ప్రతినెలా 3,016 రూపాయలు ఇప్పటివరకు 56 నెలల మొత్తం 1,68,896 రూపాయల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పిఎస్సిఎస్సి బోర్డ్ నోటిఫికేషన్లు, పరీక్షల, నియమాలను తప్పుల తడక మార్చి నిరుద్యోగుల, యువకుల తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసిన టిఎస్పిఎస్సి చైర్మన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది నిరుద్యోగ అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్2 పరీక్షను 3 నెలల సమయం ఇచ్చి తరువాత పరీక్ష నిర్వహించాలని జరగబోయే అన్ని పరీక్షలు లీకులు, తప్పులు లేకుండా, అభ్యర్థులకు సౌకర్యవంతమైన పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విషయాలను పరిగణనలోకి తీసుకొని ముఖ్యమంత్రి స్పందించి నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదతం చేస్తామని అన్నారు. నిరసనలతో పాటు సెక్రటేరియట్, ప్రగతిభవన్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణ , తెలంగాణ పాలసీ అండ్ రిసర్చ్ ఇంఛార్జి భూక్య రాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ జిల్లాఅధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు పోరిక ఉత్తమ్ నాయక్, గంధం కుమార్ కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి ,సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిమ్మయ్య సుభాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో ఘనంగా తిమ్మయ్య సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మెట్టపల్లి మిత్రమండలి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ ఆసుపత్రిలో పండ్ల పంపిణి చేశారు .మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతు ప్రజా సేవ చేయడం లో అన్ని వర్గాల వారిని ఆదుకొని గొప్ప మనసు వున్నా మహారాజు తిమ్మయ్య సుభాష్ రెడ్డి అని తన స్వంత లాభం కోసం ఆలోచన చేయకుండా సుమారు 6 కోట్లతో పాఠశాలను కళాశాల ను కట్టించి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం కి అధ్యుడు అయినారు అని అన్నారు. ఈ సందర్భంగా వారు సుఖ సంతోషం తో జీవించాలని ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా సివిల్ ఆసువత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే కాలములో ఉన్నతమైన పదవిలో ఉండాలి అని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్, శ్రీకాంత్ హెడ్ నర్స్ విజయకుమారి,స్టాఫ్ నర్స్ సునీత,టేకుమట్ల మండలం ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు సంగి రవి, మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు అందె కుమార్, సంపత్,తిరుపతి, పాల శంకర్, కనకం తిరుపతి,కిరణ్,గురుకుంట్ల కిరణ్ ఆకుల రాజు, శశి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన శివాపురం గ్రామానికి చెందిన పుల్సం గౌతం భార్య సుమలతకు రూ.5లక్షల చెక్కును ఏడీఈ సుధాకర్ శుక్రవారం మండల కేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కష్ణప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పుల్సం పురుషోత్తం, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, ఏఈ అశోక్, సబ్ ఇంజనీర్ అఖిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కాటారం డీఎస్పీ అభినందన

నవతెలంగాణ-మహాదేవపూర్



కంటితో మాట్లాడే భాషను, చెవితో మాట్లాడే భాషను వేర్వేరుగా కనిపెట్టి లిపిని తయారు చేసి తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ ముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)కు చెందిన విద్యార్థులు సర్వాల దేవిక,ఆకుతోట మల్లిక, ఆరెందేల రాజశేకర్,మద్దిరాల శివ నవదీప్ ప్రదర్శించారు. కాగా వారిని కాటారం డిఎస్పి జి.రామ్ మోహన్ రెడ్డి అభినందించారు. గైడ్ టీచర్ మడక మధు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్ను సన్మానించారు. ఈసందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేసిన ఈ కొత్త ఆలోచన,వారు చూపిన ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకొని ప్రతిభావంతులు అయ్యి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్, సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, పలిమెల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ థామస్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యానికి పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

తన భూమి అంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్న మామిడాల పోచయ్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మదునక్క శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సూరారం గ్రామానికి చెందిన తమకు రాపెల్లికోట శివారులో ఎకరం 10 గుంటల భూమి ఉందని గత 2013 నుండి తామే కాస్తు చేసుకుంటున్నామని అన్నారు. మామిడాల పోచయ్యకు సంబంధించి తమ భూమి పక్కనే ఉన్న అతని భూములు ఇతరులకు అమ్ముకున్నాడని అన్నారు. ఇటీవల అతనికి సంబంధించిన ఇలాంటి భూమి అక్కడ లేకున్నా తమ భూమిని నా భూమి అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసామని అన్నారు. తమ భూమికి సంబంధించిన పూర్తి పత్రాలు ఉన్నాయని అన్నారు. పోలీసు వారికి సమర్పించిన సంబంధం లేనట్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు . తాసిల్దార్ కార్యాలయం నుండి 2013లో తీసుకున్న భూమి పత్రాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి వివరాలు తెలుసు కోకుండా పోలీస్ వారితో ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తి వివరాలు తెలుసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న మామిడాల పోచయ్యపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్రావు సోదరుడు మార్నేని వేణు గోపాల్రావు గుండెపోటుతో మరణించగా శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన స్వగ్రామం బంగ్లా పల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ లు రామంచ భద్రయ్య, నడిపెల్లి మధుసూదన్ రావు,మామిడి రవి,ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, నాయకులు ఐలోని రాంచంద్రారెడ్డి, పేరాల దేవేందర్ రావు,గంధం ఓదాకర్,గాజర్ల చింటు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ గీతా కార్మికులకి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఆరెల్లి రాజు తాటిచెట్టు మీద నుండి పడి గాయాలు పాలు కాగా ఆయన కు శుక్రవారం ములుగు బీసీ సంక్షేమ సంఘం హాల్లో తాడి టాపర్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ చేతుల మీదుగా గాయపడిన గీతా కార్మికుడు15000 వేల రూపాయల చెక్కును అందించాడు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బత్తిని శివ శంకర్ గౌడ్. జిల్లా నాయకులు నారగాని ఎల్ల స్వామి గౌడ్. అరెల్లి శంకర్ గౌడ్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని దేవగిరి పట్నం గ్రామానికి చెందిన ఏర్రం రామకష్ణ రెడ్డి అనే రైతు అప్పుల భాదతో పురుగుల మందు తాగి శుక్రవారం అత్మ హత్య చేసుకొని మతిచెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా ములుగు మండలంలోని శ్రీ నగర్ గ్రామానికి చెందిన కరెంట్ హెల్పర్ తోట కష్ణ ఇటీవల విద్యుత్తు షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని మల్లంపల్లి గ్రామానికి చెందినసయ్యద్ రేష్మ మరణించగా వారి కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ గ్రామంలోని ఉప్పర (సగర) కులానికి చెందిన నేష సారక్క గత సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం భర్త కూడా చనిపోయాడు. శుక్రవారం బాధిత కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వైస్ చైర్మన్ ఒరగంటి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ, జనరల్ సెక్రెటరీ పోశాల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, జిల్లా కన్వీనర్ బోనాల మధు, మహాదేవపూర్ మండల్ ఇన్చార్జ్ ఆన్కారి అశోక్, కటూరం ఇన్చార్జి గుగ్గుల నాగరాజ్, చింతకింది రాజు, బల్ల సంపత్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన తీర్రి నాగలక్ష్మి ఇటీవల మరణించక వారి కుటుంబ సభ్యులను బి ఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. శుక్రవారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి ప్రస్తుత పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మదు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ శ్రీమతి జక్కు శ్రీహర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మరణించిన తిర్రి రాజబాబు భార్య నాగలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మహాముత్తారం మండల ఎస్టి సెల్ అధ్యక్షులు ఎర్నేని చిన్న నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు అంబాల రాజబాబు, మండల యువజన నాయకులు బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ ఆత్మహత్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పురుగుల మందు తాగి వీఆర్ఏ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన చెక్క సమ్మయ్య(70) వీఆర్ఏగా ఉద్యోగం చేస్తున్నాడు.అతనికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కొడుకు చనిపోయాడు. పెద్ద కొడుకుకు ఒక కుమారుడు ఉన్నాడు.ఇటీవల ప్రభుత్వం 60 సంవత్సరాలు దాటిన విఆర్ ఏ ల వారసులకు ఉద్యోగం అందించనున్నట్లు ప్రకటించడంతో సమ్మయ్యకు వయసు పై బడటంతో ఉద్యోగం చేయలేనని ఇరు కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడగా భేదాభిప్రాయాలు రాగా కుటుంబ కలహాల వల్ల వీఆర్ఏ ఉద్యోగం పోతుందని మనస్థాపానికి గురై గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం చిట్యాల హాస్పిటల్కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య చెక్క రాయమల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని రంగాపురం గ్రామంలో జి ఎం ఆర్ ఎం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని టిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతం రెడ్డి యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల చైతన్యస్త్రతోనే సైబర్ నేరాల నియంత్రణ : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, టెక్నాలజీ వాడుకుని నేరగాళ్లు ప్రజల డబ్బును దోచుకుంటున్నారని, అనవసర లింకులు క్లిక్ చేయెుద్దని, ఓటిపి పాస్వర్డ్ లు ఎవరికి చెప్పద్దని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ పుల్లా కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్బుక్ చాటింగ్ కు దూరంగా ఉండాలని ఓటీపీ ఎవరికి చెప్పొద్దని సూచి%శీ%చారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమిషన్లు, డిస్కౌంట్ ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశ చూపిస్తారని, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మొబైల్ కు వచ్చిన ఓటీపీ, ఏటీఎం పనిచేయడం లేదని, కారు గెలుచు కారు గెలుచుకున్నారని, డబ్బు రెట్టింపు అవుతుందని, మనీ ఇన్వెస్ట్మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని ఎస్పి గారు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ప్రజలు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్, లేదా డయల్ 100 కాల్ చేసి సంబంధిత వివరాలు తెలియజేస్తే , 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని ఎస్పి కరుణాకర్ గారు వివరించారు. సైబర్ నేరాలను నివారించే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజల చైతన్యమే సైబర్ నేరాల నివారణకు ఉపయోగపడుతుందని. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత వివరాలు ఇతరులతో పంచుకోకూడదని ఈ విషయంలో ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు.

అర్హులకు బీసీ,మైనార్టీ లోన్లు, గృహలక్ష్మి పథకం అందించాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దరఖాస్తు పెట్టుకున్న ప్రతి అర్హునికి ప్రభుత్వం బీసీ, ,మైనార్టీ లోన్లు, గహ లక్ష్మి పథకం అందించాలని జాతీయ కాగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ప్రకటనలో కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు.ల్యాండ్ లేని నిరుపేదలకు కూడా గహ లక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. ఇప్పటికే మంథని నియోజకవర్గంలో 25,234 దరఖాస్తులు ప్రభుత్వానికి చేరాయని,మూడు రోజుల్లో మంథని మండలంలో 3,948, రామగిరిలో 1,448, ముత్తారంలో 2,290,కమాన్ పూర్ లో 1,100, కాటరంలో 4,762,మహ దేవ్ పూర్ లో 4,200,మహ ముత్తారం లో 3,500 ,మలహర్ రావు లో 2,698, పలిమెలలో 1,288 మంది, మొత్తం 25,234 దరఖాస్తులు వచ్చాయన్నారు.మంథని నియోజకవర్గంలో దాదాపుగా 3,500 బీసీ బంధు పథకం కింద దరఖాస్తుచేసుకోవడం జరిగిందని, కానీ ప్రభుత్వం దాదాపు 2,565 మందిని మాత్రమే అర్హులగా గుర్తించడం సరికాదన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి బీసీ బంధు అమలు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైన్స్ దుకాణాల గడువులా గృహలక్ష్మీ గడువు పెంచాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం వైన్స్ దుకాణాల గడువు పెంచినట్లుగా గహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచి అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తూర్పాటి రజనీకాంత్ శుక్రవారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వం వైన్ షాప్ టెండర్లకు 15 రోజులు గడువు ఇచ్చి గహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవలు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలరోజుల పాటు గహలక్ష్మి దరఖాస్తులు గడువు పెంచాలని, 9 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు ఇవ్వకుండా ఈరోజు గహలక్ష్మి పథకానికి రేషన్ కార్డులో పేరు ఉండాలని చెప్పడం సరికాదన్నారు.

గిరిజన విద్యను నిర్జీవం చేస్తున్న ఐటీడీఏ అధికారులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజన విద్యను ఐటిడిఏ విద్యాశాఖ అధికారులు, పాలకులు నిర్జీవం చేస్తున్నారని , ఎన్నో ఆశలతో బడులకు వస్తున్న గిరిజన విద్యార్థులకు సరైన విద్య, భోజనం, రక్షణ అందడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయానిన ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీగా వచ్చి ముట్టడించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గత నేల నుంచి ఐటీడీఏ పరిధిలో గల విద్యాసంస్థల్లో సైకిల్, జీపు యాత్రలు నిర్వహించి అనేక సమస్యలను సేకరించటం జరిగిందన్నారు. ఆశ్రమ పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టు భర్తీ చేయడం లేదని, బెస్ట్



అవలెబుల్ స్కీం కింద డ్రా తీసిన విద్యార్థులను ఇప్పటి వరకు అలాట్మెంట్ చేయలేదన్నారు. అటెండర్ల పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులే ఆ పనులు చేయాల్సి వస్తోందన్నారు.

సమస్యలు పట్టించుకోని అధికారులు

గిరిజన విద్యా సంస్థల్లో సరైన కరెంటు లేదని, పుస్తకాలు, నోటు బుక్కులు, దుప్పట్లు, ఇతర వస్తువులు విద్యార్థులకు చేరలేదన్నారు. పెంచిన మెస్ కాస్మటిక్ చార్జీలను అమలు చేయాలి అన్నారు. అద్దె భవనంలో ఉంటున్న గురుకులాలకు సంక్షేమ హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం కేసీఆర్ కిట్టు మంజూరు చేయాలని, మన ఊరు మన బడి ప్రణాళికలో ప్రభుత్వ పాఠశాలను చేర్చి అభివద్ధి చేయాలన్నారు. ఐటీడీఏ పరిధి విద్యాసంస్థలు ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, స్లీపర్, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఓ వసంతరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రమేష్, ఏటూరు నాగారం మండల అధ్యక్ష కార్యదర్శులు స్వామి, ధనుష్, కార్యదర్శులు జిల్లా కమిటీ సభ్యులు జీవన్ ,సంజయ్, శివ మురళి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

టీపీయూఎస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టి పి యు.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిపియూఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన మహేందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములుకల్ల తిరుపతి, పత్తి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరపాలని, పండితుల, పిఇటిల ఉన్నతీకరణ చేపట్టాలని, పెండింగ్ డిఏలు, పిఆర్సీ ఎరియర్స్ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ ఋణాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐఆర్ ప్రకటించాలని, పిఆర్సి కమిటీ వేయాలని, 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలో అవకాశం కల్పించాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ప్రతీ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. పాఠశాలలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని, ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని



అన్నారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈనెల 19వ తేదీ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిన విషయాలను అనేకసార్లు అధికారుల దష్టికి, విద్యాశాఖ మంత్రి ని కలిసి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోవట్లేదన్నారు. 2002,2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి అన్నారు. 398 వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మన ఊరు మనబడి కింద అన్ని పాఠశాలలను అభివద్ధి చేయాలని, కెజిబివి, మోడల్ స్కూల్ ,గురుకుల ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నగదు రహిత వైద్యం అందజేయాలని పత్తి వెంకట రామిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ మార్గ నిర్దేశకులని, ఉపాధ్యాయ సమస్యలపై విస్తతంగా పోరాడి ఐక్యంగా ఉండి ప్రభుత్వ మెడలు వంచాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నంపల్లి పాపయ్య, జిల్లా బీజేపీ అధ్యక్షులు యుగేందర్,బిఎమ్ఎస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలియచేశారు. అనంతరం జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కె.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భూపాలపల్లి జిల్లా నాయకులు కె.రఘుపతి, సిహెచ్ ం ́ వ ు ణ ా ె ం డ ి ్ , ఎ స్ గిరిధర్,ఏ.శంకర్రావు,ఎన్.రాజు,ఎస్. విద్యాసాగర్,ఎస్. మమత,ఎన్. కరుణాకర్, జి. భాస్కర్, సాంబయ్య, బి. రాధిక,బి. రమేష్, శ్రీనివాస్ వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గహలక్ష్మి ధరకాస్తు దారులు అందుబాటులో ఉండాలి

పంచాయతీ కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

గహలక్ష్మి దరఖాస్తుదారులందరూ సమాచారం కోసం అందుబాటులో ఉండాలని పంచాయతీ కార్యదర్శి శంకర్ అన్నారు. శుక్రవారం శంకర్ పంచాయతీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గహలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరూ దరఖాస్తు వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు వస్తున్నందున అందుబాటులో ఉండి సమాచారం అందించాలని సూచించారు. గృహలక్ష్మి దరఖాస్తుకు గడువు ముగిసినందున దరఖాస్తుల వెరిఫికేషన్ లో భాగంగా అధికారులు సర్వే ప్రారంభించారని అన్నారు. దరఖాసుదారులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో సమాచారం అందించాలని అన్నారు.

3347 గహలక్ష్మి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-గణపురం

దరఖాస్తులు 33 47 వచ్చినట్లు తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు గణపురం మండలంలోని 17 గ్రామపంచాయతీ పరిధిలో 33 47 దరఖాస్తులు రాగా వాటివి ఆన్ లైన్ లో నమోదు చేసినట్లు ఆయన తెలిపారు

అంకిత భావంతో పనిచేస్తున్న ఏకైక సంఘం ఎస్టియు : జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ- ములుగు

ఉపాధ్యాయుల సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న ఏకైక సంఘం ఎస్టియు సంఘం అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ తెలిపారు.ఎస్టియు స్టేట్ టీచర్స్ యూనియన్ ఎటునాగారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎటూర్ నాగారంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ ఉన్నత పాఠశాల, రొయ్యూరు ప్రాథమికోన్నత పాఠశాల, ఇప్పలగడ్డ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల అనునిత్యం సమస్యల సాధన ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక సంఘం ఎస్టియు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా ఎటువంటి



ప్రమోషన్లు లేకుండా ఉపాధ్యాయులు, విద్యా రంగాన్ని తీవ్ర సంక్షోభంలో పడేస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో కోర్టు పరిధిలో ఉన్న కేసును తొలగించి తక్షణమే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని అన్నారు. పిఆర్సి కమిటీ వేసి మధ్యంతర భతి తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి బకాయిలను విడుదల చేయాలని మూడు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలో కూడా పలు సమస్యలతో చాలా ఇబ్బందులు ఉంటున్నాయని కేజీబీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టియు ఉపాధ్యాయులకు చేస్తున్న సేవలకు ఆకర్షితులై వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఇతర సంఘాల సభ్యులు దుస్స మల్లయ్య హట్కర్ స్వామి పొడి శెట్టి కిరణ్ కూచన లక్ష్మణ్ సభ్యత్వం స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు మాచర్ల టవి వీరభద్రం, మండల అసోసియేషన్ అధ్యక్షుడు అడప రాజేందర్, జిల్లా నాయకులు ఉపాధ్యాయులు నాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఇప్పుడు గుర్తొచ్చిందా... ?

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎమ్మెల్యేగా ఎన్నికైన నాలుగు సంవత్సరాలుగా మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు శుక్రవారం జరగాల్సిన మహదేవపూర్ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి హాజరు రావడం పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో పడడంతో ఎక్కడ పరువు పోతుందో అని వచ్చిన అధికారులతో రివ్యూ మీటింగ్ అంటూ డ్రామా ఆడడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్‌కు చెందిన మహాదేవపూర్ వైస్ ఎంపీపీ బండం పుష్పలత, మహాదేవపూర్ 3 ఎంపీటీసీ చల్ల రమణ, బెగులూర్ ఎంపీటీసీ చల్ల పద్మ, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత, అంబట్ పల్లి ఎంపీటీసీ బీసుల జయశ్రీ శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. గత నాలుగు సంవత్స రాలుగా మంథని ప్రాంత అభివృద్ధిని, సంక్షే మాన్ని గాలికి వదిలిన శ్రీధర్ బాబు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి మంథని ప్రాంత అభివద్ధికి ఎలాంటి కృషి చేయకుండా అభివద్ధి పేరిట మండల అధికారులతో రివ్యూలు నిర్వహించడం సరికాదన్నారు. గత ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు పంచి అక్రమ మార్గాన గెలిచిన శ్రీధర్ బాబు వ్యవహార శైలి పట్ల ప్రజల్లో చైతన్యం వచ్చిందని, ఈసారి ఆయనకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అభిప్రాయపడ్డారు. తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పుట్ట మధుకర్ చొరవతో మంథని ప్రాంతం అభివద్ధి చెందిందని అన్నారు. గత ఎన్నికల్లో పుట్ట మధుకర్ విజయం సాధించి ఉంటే మంథని నియోజక వర్గం మరింత అభివద్ధి సాధించి ఉండేదని వారు స్పష్టం చేశారు. అభివృద్ధి గురించి ఎవరైనా ఎమ్మెల్యేని ప్రశ్నిస్తే విపక్షంలో ఉన్న తాను ఏమి చేయలేనని ఆయన పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు అభివద్ధి పనులు గురించి ఏమ్మెల్యే ను అడుగుతే మా ప్రభుత్వం లేదు నేను ఎం చెయ్యాలనే సమాధానం చెప్పడం తప్ప ఒక్క అభివృద్ధి పని చేసిన పాపానలేదన్నారు. ఇప్పుడు మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావని ప్రశ్నించారు.

కార్పొరేటరా మజాకా ... డ్రైనేజీలేక కాలనీ ప్రజల అవస్థలు

కాలనీలో వెదజల్లుతున్న మురుగు నీటి దుర్గంధం

పట్టించుకోని పాలకులు - ఆందోళనలో కాలనీవాసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ పరిధి రామారం శ్రీసాయి జూనియర్ కళాశాల సమీపంలో డ్రైనేజీ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు కమిషనర్, కలెక్టర్, సంబంధిత డివిజన్ అధికారులు, కార్పొరేటర్‌కు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ పలు మార్లు ఫిర్యాదులు చేస్తే కార్పొరేషన్ అధికారులు మాత్రం తమ సమస్య అయిపోయిందని సెల్ ఫోన్‌కు మేసేజ్ పెట్టడం పరిపాటిగా మారిందని బాధిత కాలనీవాసుడు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నాడు. రామారం ధర్మకాంట ఎదురుగా కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న శ్రీసాయి జూనియర్ బాలుర కళాశాల సమీపంలోని మేయిన్ రోడ్డు పక్కన సరియైన డ్రైనేజీ లేక మురుగు నీరు ప్రధాన రహదారిపైకి వస్తున్న అటు అర్ అండ్ బీ అధికారులు, ఇటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని బాధిత కాలనీవాసుడు ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారి పైకి మురుగునీరు రాకుండా కాలనీవాసులకు, వాహనదారులకు, పాదాచారులకు దుర్గంధం రాకుండా చూసి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో మంత్రి కేటీఆర్‌కు రిజిస్ట్రార్ పోస్టు ద్వారా తమ సమస్యను ఎకరువు పెడతామని హెచ్చరించారు. ఈ విషయంపై ఆర్ అండ్ బీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే...

సైబర్ నేరాలపై ప్రజల ప్రవర్తనంగా ఉండాలి

వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-వర్ధన్నపేట

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం వర్ధన్నపేట పట్టణంలో ఫిరంగిగడ్డ ప్రాంతంలో మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతల నిర్మూలన, సోషల్ మీడియా ద్వారా మోసాలు, రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు తదితర అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీసు జాగతి కళా బందం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ హాజరై కళాబందం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను శ్రద్ధగా తిలకించారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ హజరయ్యారు. రెండు గంటల పాటు కళాప్రదర్శన కొనసాగింది. సమాజంలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ మోసాలపై కళాకారుల బందం తమ ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరించి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను నిర్మూలించి శాస్త్రీయ దక్పథంతో కూడిన అవగాహన కల్పించేందుకు యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళ రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబంద సభ్యులు నాగమణి (ఏఎస్సై) హెడ్ కానిస్టేబుల్లు విలియం, వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాస్, విక్రంరాజు, నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సర్పంచ్‌ల ఫోరం సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి తాసిల్దారుగా జగత్ సింగ్ పదవి బాధ్యతలు చేప ట్టిన సందర్భంగా, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు ఆధ్వర్యంలో సర్పంచులు తహశీల్దార్‌ను ఘనంగా శాలువా తో సన్మానించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దష్టికి తీసుకువస్తే, సాధ్యమైనంత మేరపరిష్కరించే దిశగా ప్రయత్నిస్తారని హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచులు, కుర్ర సాంబమూర్తి, సామల జమున సురేష్ రెడ్డి, కడారి రమా ప్రసాద్, వేలంగి మేరీ, దుగ్యాన్ని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-దామెర

శనివారం దామెర విద్యుత్ సబ్‌స్టేషన్లో నెలవారి విద్యుత్ మరమ్మత్తు కారణంగా దామెర సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఉదయము 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వి ద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించగ లరని ఏఈ గుర్రం రమేష్ తెలిపారు.

రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా నర్సయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుని గా కందుగుల నర్సయ్య ను నియమించారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతుల మీదుగా ఉత్తర్వులు కందుగుల నర్సయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నర్సయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ రైతు సంక్షేమంకోసం కృషి చేయాలన్నారు. రైతులకు అవసరమయ్యే సమాచారాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా రైతులకు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మలయాకయ్య, సిలివెరు కుమారస్వామి, చందుసాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఉపాధ్యాయుల ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలి : యూఎస్‌పీసీ

నవతెలంగా-పరకాల

జిల్లా కేంద్రాల్లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నా ర్యాలీని విజయవంతం చేయాలని యూఎస్‌పిసి జిల్లా బాధ్యులు మెరుగు ప్రసన్న శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాధర్నా వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యుఎస్‌పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేస్తున్న ర్యాలీ ,మహా ధర్నా విజయవంతం చేస్తూ పిఆర్సి కమిటీ చేస్తున్న న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించేలా పోరాటం చేయాలన్నారు .ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ వేయాలని, జులై 1 నుండి ఐ ఆర్ ను చేయాలని ,కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతన చెల్లించాలని, ఓపిఎస్ చేయాలని, పిటి, హిందీ పండిట్లకు పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడుతామని అన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న బిల్లులను పరిష్కరించి ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథం, బిక్షపతి, రాజమౌళి, శశికాధర్, శశికాధర్, సారయ్య, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణ విధుల్లో సెక్టార్, పోలీస్ అధికారులు అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. డీఆర్డీఏ కార్యాలయంలో తూర్పు, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గం కి సంబంధించిన సెక్టార్, పోలీస్ అధికారులకు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నుండి వచ్చిన హ్యాండ్ బుక్‌లోని ప్రతీ పేజీని సెక్టార్, పోలీస్ అధికారులు చదివి ఎన్నికల నిర్వహణ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కేటాయించిన పోలింగ్ స్టేషన్ ని ఈ నెల 15 నుండి 20 వ తేదీ లోపు సెక్టార్, పోలీస్ అధికారులు జాయింట్ గా ఫస్ట్ విజిట్ చేసి రావాలన్నారు. అక్కడ ఉన్న మౌలిక సదుపాయల పైన ఖచ్చితమైన రిపోర్ట్ ఇవ్వాలన్నారు

పోలింగ్ స్టేషన్‌లో ఉండాలిసిన అన్నీ సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా సదుపాయలు ఉన్నాయా.. లేవా అని పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సంబంధిత ఎంపీడీఓ లను కూడా పోలింగ్ స్టేషన్ కి తీసుకెళ్లాలిసిందిగా కలెక్టర్ సూచించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమం లో పరకాల, తూర్పు, వర్ధన్నపేట నియోజక వర్గాలకు సంబంధించి 42 మంది సెక్టార్, 38 మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పి. రవీందర్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర సమన్వయకర్త లెక్కల వీరేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలవుతున్న నూతన పెన్షన్ విధానమైన కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర సమన్వయకర్త లెక్కల వీరేశం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు టీఎస్‌సీపీఎస్ఈయూ హైదరాబాద్‌లో తల పెట్టిన భారి బహిరంగ సభకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1వ తేదీ 2004 సవత్సరం నుండి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు అవుతున్న నూతన పెన్షన్ విధానమైన కంట్రీ బ్యూటరీపెన్షన్ పథకం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ విధానం వళ్ళ 30 నుండి 35 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ అయిన తర్వాత పెన్షన్ ఎంత వస్తుందనేది ప్రశ్నార్ధకంగా మారి ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్‌కు భద్రత కరువైందన్నారు. కంట్రీ బ్యూటరీ పెన్షన్ పథకం విధానాన్ని రద్దు పరిచి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం అందచేసే పాత పెన్షన్ పథకాన్ని తిరిగి పునరుద్దరించాలనే డిమాండ్‌తో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దాదాపు 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులతో శనివారం మధ్యాన్నం 3 నుండి భారి బహిరంగ సభ తెలంగాణా రాష్ట్ర కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు వారి వారి కుటుంబాలతో హాజరై సభను జయప్రదం చేసి మన ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియచేయాలని కోరారు. ఈ సభకు వచ్చే ఉద్యోగ ఉపాధ్యాయుల సౌకర్యార్థం రంగాశాయిపేట, ఓసిటి, ఎంజిఎం, హనుమకొండ చౌరస్తా, చింత గట్టు క్యాంప్, కేయూసీ క్రాస్, పబ్లిక్ గార్డెన్, జెడ్పీ కార్యాలయం, సుబేదారి మొదలైన ప్రధాన కేంద్రాల నుంచి శనివారం ఉదయం 10 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు.

ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు అంబేద్కరిజం జేఏసీ కృతజ్ఞతలు



నవతెలంగాణ వర్ధన్నపేట

నియోజకకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా అభివద్ధి పరిచేందుకు ప్రభుత్వ జీవోతో పాటు, పాలనా సౌలభ్యం మరియు మౌలిక వసతుల కల్పన కోసం రూ.26కోట్ల నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆరూరిరమేశ్‌కి అంబేద్కరిజం జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు శుక్రవారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బేతి నరసింహస్వామిని శాలువాలతో సన్మానించి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కరిజం జేఏసీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ స్వామి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సంయమనంతో డాక్టర్స్ , సిబ్బందిని కో-ఆర్డినేట్ చేస్తూ వివిధ రకాల ఇబ్బందులతో హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రసవాలు చేయడంలో డాక్టర్స్ అద్భుత విజయాలు సాధించి ఈ హాస్పిటల్ కి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారనీ అభినందించారు. రకాల ఇబ్బందులతో వచ్చిన వారిని ఆదరించి అక్కున చేర్చుకుని వైద్య సేవలు అందిస్తు ఈ నాడు 100 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా అభివద్ధిలో భాగ స్వామ్యులైన వైద్యులకు ,సిబ్బందికి , ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్య క్రమంలో నాయకులు , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.